JAYABHERIDAILY.COM
తెలుగు దినపత్రిక
ప్రభాత
జయభేరి
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
మేడ్చల్ - మల్కాజిగిరి | బుధవారం 12-11-2025
Medchal - Malkajgiri | Wednesday 12-11-2025
jayabherinews
సంపుటి : 02 | సంచిక : 166 | పేజీలు : 8 | వెల : 5
Vol. 02 | Issue 166 | Pages : 8 | ₹: 5

విలేకర్లు కావలెను
మీకు జర్నలిజంలో ఆసక్తి ఉందా?
సమస్యల్ని ప్రశ్నించేందుకు సరైన అస్త్రం కోసం ఎదురు చూస్తున్నారా?
మీకు అవకాశం కల్పించేందుకు మేము సిద్ధంగా ఉన్నాం..!
ప్రభుత్వానికి ప్రజలకి మధ్య వారధిగా ఉంటూ..
డిజిటల్ మీడియా రంగంలో సరికొత్త హంగులతో మీ అరచేతిలో...
"జయభేరి" తెలుగు దినపత్రిక.. నీకో చక్కని వేదికగా నిలుస్తుంది...
9391 544 889
call me
jayabheripaper@gmail.com

ఎన్నికల నిబంధనలను తుంగలో తొక్కిన కాంగ్రెస్

- భట్టి విక్రమార్క పర్యటన దుర్మార్గం

✍ జయభేరి, హైదరాబాద్ :

జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో జరుగుతున్న ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పద్ధతి విస్మయకరంగా ప్రజాస్వామ్య విలువలను పాడు చేస్తోందని బీఆర్ఎస్ పార్టీ ఆరోపించింది. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్వయంగా నిబంధనలు పక్కనబెట్టి జూబ్లీహిల్స్లో పర్యటించడం ఘోరమైన ఎన్నికల నియమావళి ఉల్లంఘన. ఆయనతోపాటు మంత్రులు, కాంగ్రెస్ నాయకులు బరితెగించి డబ్బులు పంపిణీ చేస్తూ ఓటర్లను ప్రలోభపెడుతున్నారు.
ప్రజలు ప్రశ్నిస్తే కాంగ్రెస్ అనుచరులు దాడులకు దిగుతున్నారు. ఈ దౌర్జన్యాల మధ్య పోలీసులు, ఎన్నికల అధికారులు మౌనం వహించడం అత్యంత ఆందోళనకర విషయం. ఎన్నికల వ్యవస్థపై ప్రజల నమ్మకాన్ని దెబ్బతీసే ఈ చర్యలను వెంటనే ఆపాలని బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా డిమాండ్ చేస్తోంది. ఎన్నికల సంఘం వెంటనే దృష్టి సారించి, భట్టి విక్రమార్క సహా ఉల్లంఘనలకు పాల్పడిన కాంగ్రెస్ నేతలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది.

ఎర్రకోట పేలుళ్ల సూత్రధారులను వదిలిపెట్టం

- భూటాన్ నుంచి మోదీ హెచ్చరిక
- ఢిల్లీ ఎర్రకోట సమీపంలో కారులో భారీ పేలుడు
- భూటాన్ పర్యటన నుంచే తీవ్రంగా స్పందించిన ప్రధాని
- బాధిత కుటుంబాలకు యావత్ దేశం అండగా ఉంటుందని భరోసా

✍ జయభేరి, న్యూఢిల్లీ:

ఢిల్లీలోని చారిత్రక ఎర్రకోట సమీపంలో జరిగిన కారు పేలుడు ఘటనపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్రంగా స్పందించారు. ఈ దారుణానికి పాల్పడిన కుట్రదారులను ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టబోమని ఆయన హెచ్చరించారు. నిన్న సాయంత్రం జరిగిన ఈ ఘటనలో 9 మంది మరణించగా, 20 మంది గాయపడిన విషయం తెలిసిందే. ప్రస్తుతం రెండు రోజుల పర్యటన నిమిత్తం భూటాన్లో ఉన్న ప్రధాని మోదీ...

7 లో

జూబ్లీహిల్స్‌లో ముగిసిన ఉప ఎన్నిక పోలింగ్

- జూబ్లీహిల్స్ విన్నర్ కాంగ్రెస్..
- ఎగ్జిట్ పోల్స్ ఫలితాలు..

✍ జయభేరి, హైదరాబాద్, నవంబర్ 11:

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక పోలింగ్ ముగిసింది. పలు సర్వే సంస్థలు తమ ఎగ్జిట్ పోల్స్‌ను ప్రకటిస్తున్నాయి. ఈ పోల్స్ ఫలితాలు ప్రధానంగా రెండు పార్టీల మధ్యే మొగ్గు చూపే అవకాశం ఉంది. అనేక సంస్థల అంచనాల ప్రకారం.. అధికార కాంగ్రెస్ పార్టీకే విజయం సాధిస్తాయని పేర్కొన్నాయి. 47 శాతం ఓటింగ్‌తో కాంగ్రెస్ గెలుపు సాధ్యమని అంచనా వేశాయి. బీఆర్ఎస్‌కు కొన్ని సంస్థలు 41 శాతం ఓటింగ్ పడినట్లు తెలిపాయి. తుది ఫలితం ఈ నెల 14వ తేదీన తెలుస్తుంది.

నాగన్న సర్వే: కాంగ్రెస్ 47 శాతం, బీఆర్ఎస్ 41 శాతం, బీజేపీ 8 శాతం ఓట్లు
JANMINE సర్వే: కాంగ్రెస్‌కు 42.5 శాతం, BRS 41.5 శాతం, బీజేపీ 11.5 శాతం ఓట్లు
స్మార్ట్ పోల్: కాంగ్రెస్ 48.2, బీఆర్ఎస్ 42.1 శాతం ఓట్లు
చాణక్య స్ట్రాటజీ: కాంగ్రెస్ 46 శాతం, బీఆర్ఎస్ 41 శాతం, బీజేపీ 6 శాతం ఓట్లు
పీపుల్స్ పల్స్: కాంగ్రెస్ 48 శాతం, బీఆర్ఎస్ 41 శాతం, బీజేపీ 6 శాతం ఓట్లు
HMR సర్వే: కాంగ్రెస్‌కు 48.3 శాతం, బీఆర్ఎస్‌కు 43.18శాతం, బీజేపీకి 5.84 శాతం ఓట్లు లభించే అవకాశముందని పేర్కొంది

...మిగతాది 7 లో

ప్రభుత్వ లాంఛనాలతో అందెశ్రీ అంత్యక్రియలు

- పాఠ్యపుస్తకాల్లో జయ జయహే తెలంగాణ గీతాన్ని చేరుస్తాం
- అందెశ్రీ కుటుంబ సభ్యుల్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం
- పాడె మోసి అందెశ్రీకి అంతిమ వీడ్కోలు పల్కిన సిఎం రేవంత్ రెడ్డి
- పద్మశ్రీ ఇవ్వాలని కేంద్రాన్ని కోరతామన్న సీఎం

✍ జయభేరి, హైదరాబాద్, నవంబర్ 11 :

ప్రముఖ కవి, రాష్ట్ర గేయ రచయిత అందెశ్రీ అంత్యక్రియలు ఘట్‌కేసర్‌లో ప్రభుత్వ అధికారిక లాంఛనాలతో పూర్తయ్యాయి. ఈ అంతిమ సంస్కారాలకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పాటు పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. అంత్యక్రియల్లో పాల్గొని సీఎం రేవంత్‌రెడ్డి స్వయంగా కవి అందెశ్రీ పాడెను మోశారు. అందెశ్రీ పట్ల తనకున్న గౌరవాన్ని, ప్రేమను చాటుకున్నారు. అందెశ్రీ కుటుంబసభ్యులు, బంధువులు, సన్నిహితులు, ఆయన అభిమానులు పెద్ద సంఖ్యలో అంత్యక్రియల్లో పాల్గొని కడసారి వీడ్కోలు పలికారు.అంతకుముందు లాలాపేట్ నుంచి తార్నాక, ఉప్పల్ మీదుగా ఘట్‌కేసర్‌లోని ఎన్ఎఫ్‌సీ నగర్ వరకు అందెశ్రీ అంతిమయాత్ర కొనసాగింది. అనంతరం పోలీసు లాంఛనాలతో ప్రభుత్వం అధికారికంగా అందెశ్రీ అంత్యక్రియలు నిర్వహించి ప్రజాకవిని సాగనంపింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు శ్రీధర్‌బాబు, జూపల్లి కృష్ణారావు, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ తదితరులు అశ్రు నయనాలతో అందెశ్రీకి వీడ్కోలు పలికారు.
అందెశ్రీ కుటుంబానికి అండగా నిలిచిన తెలంగాణ ప్రభుత్వం. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. 'అందెశ్రీ రాసిన ప్రతిపాట ప్రజా జీవితంలోంచి పుట్టుకొచ్చింది. అందెశ్రీ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇస్తాం. అందెశ్రీ స్మృతీవనం

...మిగతాది 2 లో

ఉదారంగా ఆదుకోండి

- మొంథా తుపానుతో రాష్ట్రానికి రూ.6,384 కోట్ల నష్టం
- ముందస్తు ప్రణాళికతో ప్రాణ నష్టం జరగకుండా కాపాడాం
- గత పాలకులు విపత్తు నిధినీ ఖాళీ చేశారు
- మొంథా తుపాను నష్టంపై అంచనాకు వచ్చిన కేంద్ర బృందంతో ముఖ్యమంత్రి చంద్రబాబు
- ఆర్టీజీఎస్ వ్యవస్థ ద్వారా నష్టాన్ని తగ్గించారని సీఎంను కొనియాడిన కేంద్ర బృందం

✍ జయభేరి, అమరావతి, నవంబరు 11:

ఆంధ్రప్రదేశ్ కు మొంథా తుపాను కారణంగా వాటిల్లిన నష్టంపై త్వరితగతిన నివేదిక ఇచ్చి ఉదారంగా ఆదుకునేలా సిఫార్సు చేయాలని కేంద్ర బృందాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కోరారు. తుపాను కారణంగా ఇళ్లు, రహదారులు, విద్యుత్ స్తంభాలు, పంటలు, ఆక్వా, చేనేత రంగాలు దెబ్బతిన్నాయని అన్ని రంగాల్లో మొత్తంగా రూ.6384కోట్ల రూపాయల నష్టం వాటిల్లినట్టు కేంద్ర బృందానికి సీఎం వివరించారు. మంగళవారం సీఎం క్యాంపు కార్యాలయంలో తుపాను నష్టంపై అంచనాకు వచ్చిన కేంద్ర హోంశాఖ సంయుక్త కార్యదర్శి పాసుమీ బసు నేతృత్వంలోని కేంద్ర బృందం ముఖ్యమంత్రి చంద్రబాబుతో సమావేశమైంది. క్షేత్రస్థాయిలో జరిపిన పరిశీలనల్ని సీఎం దృష్టికి తీసుకువచ్చింది. రెండు బృందాలుగా వేర్వేరు ప్రాంతాల్లో

...మిగతాది 2 లో

కొమ్మపల్లి గురకుల పాఠశాలలో కవిత

- పిల్లలకు హెల్త్ క్యాంపు నిర్వహించాలి
- సిబ్బందిని నియమించాలి

✍ జయభేరి, నల్గొండ :

నల్లగొండ జిల్లా, దేవరకొండ మండలం కొమ్మపల్లి గురుకుల పాఠశాలను తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మంగళవారం సందర్శించారు. గురుకులంలో పరిస్థితులు, ఇతర సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. కవిత మాట్లాడుతూ.. దేవరకొండ ఎస్టీ బాలుర రెసిడెన్షియల్ హాస్టల్ లో ఉన్నాం. ఇక్కడి హాస్టల్ గురించి నేను ఒక రోజు పేపర్ లో వార్త చదివా. భారీగా వర్షం పడటంతో మోకాళ్లలోతు నీళ్ల నుంచి విద్యార్థులు బయటకు వచ్చారు. అప్పుడే ఈ స్కూల్ ను విజిట్ చేయాలనుకున్నా. ఇక్కడ వచ్చి చూస్తే ఇది లోతట్టు ప్రాంతం, స్కూల్ కు కాంపౌండ్

...మిగతాది 7 లో

శెహభాష్.. తెలంగాణ పోలీస్

✍ జయభేరి, హైదరాబాద్, నవంబర్ 11:

మనం అనేక సందర్భాల్లో చెప్పుకున్నాం కదా.. పోలీసుల మీద రాజకీయ ఒత్తిడి లేకుంటే.. పోలీసులను వారి పని వారిని చేసుకొనిస్తే అద్భుతమైన ఫలితాలు వస్తాయని.. అసాంఘిక శక్తుల ఆటలు సాగవని.. సంఘవిద్రోహశక్తుల దుర్మార్గాలు ముందుకెళ్లవని.. అలాంటి పనిని తెలంగాణ పోలీసులు చేసి చూపించారు. యావత్తు దేశం మొత్తం తమ వైపు చూసుకునేలా చేశారు. నేటి స్మార్ట్

...మిగతాది 2 లో



భారీ విధ్వంసానికి కుట్ర

✍ జయభేరి, న్యూఢిల్లీ, నవంబర్ 11:

ఢిల్లీ ఎర్రకోట సమీపంలో బాంబు పేలుడు కేసు దర్యాప్తు జరుపుతున్న అధికారులకు షాకింగ్ విషయాలు తెలుస్తున్నాయి. దేశంలో అలజడి రేపేందుకు దేశ సరిహద్దుల్లో కాచుకొని కూర్చొని ఉన్న ఉగ్రమూకలు వేస్తున్న పన్నాగాలు క్రమంగా వెలుగులోకి వస్తున్నాయి. దీనికి దేశంలో వైట్ కోటు వేసుకొన్న వ్యక్తులు వారికి సహకరిస్తున్న సంగతి ఇప్పటికే ప్రపంచానికి తెలియవచ్చింది. ఆపరేషన్ సిందూర్‌తో దెబ్బతిన్నప్పటికీ బుద్ధి తెచ్చుకోని ఉగ్రమూకలు పదేపదే ఇండియాను టార్గెట్ చేస్తున్నాయి. ఏదో రూపంలో హాని తలపెట్టాలని చూస్తున్నాయి. ఉగ్రవాద మాడ్యూల్‌లో నలుగురు వైద్యులు కీలక వ్యక్తులు అని దర్యాప్తులో తేలింది. ఇందులో కాశ్మీర్‌కు చెందిన ముగ్గురు వైద్యుల పాత్రపై దర్యాప్తు సాగుతోంది. మరోవైద్యురాలు లక్నోకు చెందిన షాహీన్. పాకిస్తాన్ కేంద్రంగా పని చేస్తున్న

...మిగతాది 2 లో

మరణం తరువాత ఏమిటి?

2 లో

మొదటిపేజీ తరువాయి

అందెశ్రీ అంత్యక్రియలు

ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్ర సాధనలో అందెశ్రీ పాత్ర మరువలేనిది. రక్తాన్ని చెమటగా, పాటగా మార్చి ప్రజలకు అందించారు. అందెశ్రీతో నాది సోదర అనుబంధం. ఆయన లేకపోవడం నాకు వ్యక్తిగతంగా లోటు. అందెశ్రీకి పద్మశ్రీ ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరతాం. కిషన్ రెడ్డి, బండి సంజయ్ దీనిపై సహకరించాలి' అన్నారు. సోమవారం ఉదయం అందెశ్రీ తన ఇంట్లో తీవ్ర అస్వస్థతకు గురై కన్నుమూశారు. అయితే వాష్ రూం వద్ద కుప్పకూలిపోయినట్లు గుర్తించిన కుటుంబసభ్యులు అందెశ్రీని గాంధీ ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన డాక్టర్లు అప్పటికే ఆయన మృతిచెందారని తెలిపారు. అందెశ్రీ చనిపోయి అదివరకే 5 నుంచి 6 గంటలు అయి ఉండొచ్చునని గాంధీ డాక్టర్ ఒకరు తెలిపారు. అందెశ్రీ మృతిపట్ల తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మంత్రులు, కేసీఆర్, కేటీఆర్, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, ప్రధాని మోదీ, ఏపీ సీఎం చంద్రబాబు సహా పలువురు ప్రముఖులు సంతాపం తెలిపారు. సాహితీ ప్రపంచంలో ఆయన లేని లోటు పూడ్చలేనిదన్నారు. తెలంగాణ ఉద్యమానికి తన పాటతో ప్రాణం పోసిన దిగ్గజ కవి, రచయిత అందెశ్రీ మరణం రాష్ట్రానికి తీరని లోటని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. సోమవారం అనారోగ్యంతో మృతి చెందిన అందెశ్రీ అంత్యక్రియలు మంగళవారం ఘట్ కేసర్‌లోని ఆయన స్వగ్రామంలో ప్రభుత్వ లాంఛనాలతో జరిగాయి. సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా ఈ అంతిమయాత్రలో పాల్గొని.. పాడె మోసి ఆయనకు కన్నీటి వీడ్కోలు పలకడం అందరి హృదయాలను కదిలించింది. ఈ సందర్భంగా మాట్లాడిన సీఎం రేవంత్ రెడ్డి.. అందెశ్రీ తన జీవితాన్ని, గళాన్ని, కలాన్ని నిస్వార్థంగా తెలంగాణ సమాజానికే అంకితమిచ్చారని కొనియాడారు. ఆయన చివరి రోజు వరకు సాధారణ జీవితం గడిపిన మహనీయుడని గుర్తు చేసుకున్నారు. దివంగత కవి కుటుంబానికి అండగా నిలబడతామని ప్రకటిస్తూ.. ఆయన కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇస్తామని సీఎం హామీ ఇచ్చారుఅంతేకాక.. తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తినిచ్చిన ఆయన రచించిన 'జయ జయహే తెలంగాణ' పాటను పాఠ్యాంశంగా పాఠశాల సిలబస్‌లో చేరుస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారు. అందెశ్రీ రచనలన్నింటినీ సేకరించి పుస్తక రూపంలో తీసుకొచ్చి.. రాష్ట్రంలోని అన్ని గ్రంథాలయాలలో అందుబాటులో ఉంచుతామని హామీ ఇచ్చారు. ఆయన రాసిన 'నిప్పుల వాగు' పుస్తకం ఒక మార్గదర్శిగా నిలిచిందని అభిప్రాయపడ్డారు అందెశ్రీ వ్యక్తిగతంగా తనకు చాలా దగ్గరి వ్యక్తి అని.. ఆయన లేని లోటు తన కుటుంబానికి వ్యక్తిగతంగా తీరని నష్టమని సీఎం రేవంత్ రెడ్డి ఆవేదన చెందారు. గతంలో గద్దర్ పాటతో పాటు, అందెశ్రీ పాట కూడా ఉద్యమానికి ఎంతో బలాన్ని ఇచ్చిందని అన్నారు. ఆయన పేరు మీద ఒక స్మృతివనం ఏర్పాటు చేయాలని కూడా ప్రభుత్వం నిర్ణయించిందిచివరిగా.. అందెశ్రీకి పద్మశ్రీ గౌరవం దక్కాలని గతేడాది కేంద్రానికి లేఖ రాసినా రాలేదని గుర్తు చేశారు. ఈసారి కూడా కేంద్రానికి లేఖ రాస్తామని.. ఈ విషయంలో కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డి సహకరించాలని ఆయన కోరారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు కలిసి అందెశ్రీకి ఆ గౌరవాన్ని దక్కేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

భారీ విధ్వంసానికి కుట్ర

జైష్ ఎ మొహమ్మద్ మహిళా విభాగాన్ని ఏర్పాటు చేసినట్టు షాహిన్ తెలుస్తోంది. ఆమె గురించి చెబుతూ అల్‌ఫలాహ్ విశ్వవిద్యాలయంలోని సిబ్బంది వణిగిపోతున్నారు. నిజంగా అలాంటి వ్యక్తి అనుకోలేదని ఆమె మాట తీరు, ప్రవర్తన చాలా వింతగా ఉండేదని అంటున్నారు. వైద్యురాలిగా ఉంటున్న షాహిన్ గురించి ఎవరికీ పెద్ద తెలియదని అల్‌ఫలాహ్ విశ్వవిద్యాలయంలోని పని చేస్తున్నవైద్యులు, ప్రొఫెసర్స్, సిబ్బంది చెబుతున్నారు. తన పని తాను చేసుకొని వెళ్లిపోయేదని, అయితే ఆమెను కలవడానికి చాలా మంది గుర్తుతెలియని వ్యక్తులు వచ్చేవారని వివరిస్తున్నారు. లక్నోలో ఉంటున్న ఆమె ఫరీదాబాద్‌లో భారీ పేలుడుకు కుట్ర చేశారని పోలీసులు అరెస్టు చేసిన తర్వాత ఆమె గురించి కథలు కథలుగా చెప్పుకుంటున్నారు. ఆమె కారణంగా విధుల్లో ఇబ్బంది పడ్డ చాలా మంది యాజమాన్యానికి ఫిర్యాదు చేశారని గుర్తు చేస్తున్నారు. ప్రస్తుతం ఈ కేసు విషయంలో జాతీయ దర్యాప్తు సంస్థ విచారణ చేస్తోంది. అధికారులకు పూర్తిగా సహకరిస్తామని వారి అడిగిన వివరాలు చెప్పినట్టు సిబ్బంది వెల్లడించారు. సిబ్బంది, సహచరులు చెప్పిన వివరాలు ఆధారంగా అధికారులు విచారణ చేస్తున్నారు. అసలు ఈ షాహిన్ ఎక్కడి నుంచి వచ్చింది. ఎవరెవరితో సంబంధాలు ఉన్నాయో ఆరా తీస్తున్నారు. పాకిస్తాన్‌లో జేఈఎం వ్యవస్థాపకుడు మసూద్ అజార్ సోది సాదియా అజార్ నేతృత్వంలో ఉన్న విభాగానికి చెందిన భారత్ శాను ఈమెకు అప్పగించారని దర్యాప్తులో తేలింది. అదే యూనివర్శిటీలో పని చేస్తున్న డాక్టర్ ముజమ్మీల్ గనాయ్ అలియాస్ ముసైబ్‌తో షాహిన్‌కు సంబంధాలు ఉన్నట్టు తేల్చారు. అతను ఉంటున్న గదులనుంచిదాదాపు మూడువేలకిలోల పేలుడు పదార్థాలుస్వాధీనం చేసుకున్నారు. అస్సాల్ట్ రైఫిల్, పిస్టల్, పేలుడు పదార్థాలు స్వాధీనం చేసుకున్న కారు కూడా షాహిన్ పేరు మీద ఉన్నట్టు విచారణలోస్పష్టమైంది.

ఉదారంగా ఆదుకోండి

పర్యటించి తుపాను నష్టాన్ని అంచనా వేశామని వివరించింది. కోనసీమ, తూర్పుగోదావరి, ఏలూరు, కృష్ణా, ప్రకాశం, బాపట్ల జిల్లాల్లో వేర్వేరు ప్రాంతాలను సందర్శించనట్టు తెలిపింది. మొంథా తుపాను, భారీ వర్షాల కారణంగా జరిగిన నష్టంపై రాష్ట్ర రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ప్రజంటేషన్ ద్వారా కేంద్ర బృందానికి వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా 443 మండలాల్లోని 3,109 గ్రామాలు మొంథా తుపాను కారణంగా ప్రభావితం అయ్యాయని ప్రభుత్వం నివేదికలో పేర్కొంది. దాదాపు 10 లక్షల మంది తుపానుతో పాటు భారీ వర్షాలకు ప్రభావితం అయ్యారని వెల్లడించింది. రాష్ట్రవ్యాప్తంగా 9,960 ఇళ్లు నీట మునిగాయని 1.11 లక్షల కుటుంబాలు నిరాశ్రయులయ్యారని ప్రభుత్వం పేర్కొంది. తుపాను ప్రభావంతో కురిసిన భారీ వర్షాలకు 4,566 ఇళ్లు దెబ్బతిన్నట్టు వివరించింది. 1.61 లక్షల హెక్టార్లలో పంట దెబ్బతిందని.. 3.27 లక్షల మంది రైతులు నష్టపోయారని కేంద్ర బృందానికి నివేదించింది. వ్యవసాయ పంటలతో పాటు ఆక్వా, పశుసంవర్ధకం, చేనేత రంగం కూడా తీవ్రంగా నష్టపోయినట్టు వెల్లడించింది. 4,794 కిలోమీటర్ల మేర రహదారులు దెబ్బతిన్నాయని, 12,856 విద్యుత్ స్తంభాలు నేల కూలినట్టు తెలిపింది. అలాగే 2,318 విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు పాడయ్యాయని నివేదికలో పేర్కొంది. మొంథా తుపాను వల్ల నష్టపోయిన ప్రజల్ని ఆదుకునేందుకు 22 జిల్లాల్లో 1.92 లక్షల మందిని రిలీఫ్ క్యాంపులకు తరలించామని ప్రభుత్వం వెల్లడించింది. మొత్తం 3.36 లక్షల కుటుంబాలకు రూ.3 వేల చొప్పున తక్షణ ఆర్థిక సాయంగా అందించినట్టు కేంద్ర బృందానికి వివరించింది. రాష్ట్రంలో రహదారులు, విద్యుత్ లాంటి మౌలిక సదుపాయాలను తక్షణం పునరుద్ధరించేందుకు తక్షణ సాయంగా రూ.2,622 కోట్లను మంజూరు చేయాల్సిందిగా ప్రభుత్వం కేంద్ర బృందానికి నివేదించింది.

శెహభాష్.. తెలంగాణ పోలీస్

కాలంలో సైబర్ నేరాలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. దుర్మార్గులు రకరకాల విధాలుగా ప్రజలను మోసం చేస్తున్నారు.. మెసేజ్లు పంపించడం.. లింకులు సెండ్ చేయడం.. డిజిటల్ అరెస్టులు.. మాదక ద్రవ్యాలు దొరికాయని చెప్పడం.. ఇలా రకరకాల విధానాల్లో మోసాలు చేస్తూ అక్రమాలకు పాల్పడుతున్నారు సైబర్ నేరగాళ్లు.. ఇలా అమాయకులను మోసం చేస్తే కోట్లకు కోట్లు సంపాదిస్తున్నారు. పైగా ఈ డబ్బులను రకరకాల విధానాలలో మార్చేస్తూ తమ వద్దకు తెచ్చుకుంటున్నారు. ఇలా దొంగిలించిన డబ్బులను మ్యూల్ ఖాతాల సహాయంతో తమ వద్దకు తెచ్చుకుంటున్నారు.. అయితే ఈ తరహా మోసాలు ఇటీవల అధికంగా పెరగడంతో తెలంగాణ సైబర్ పోలీసులు దృష్టి సారించారు. అంతే కాదు సరికొత్త ఆపరేషన్ చేసి యావత్ దేశం మొత్తం తమ వైపు చూసేలా చేశారు. తెలంగాణ పోలీసులకు ఇటీవల కాలంలో సైబర్ ఫిర్యాదులు పెరిగిపోయాయి. తెలంగాణ సైబర్ పోలీసులు ఎన్ని విధాలుగా అవగాహన కల్పించినప్పటికీ నేరాలు తగ్గడం లేదు. ఈ నేపథ్యంలో ఇటీవల తమకు అందిన ఫిర్యాదుల ఆధారంగా తెలంగాణ సైబర్ పోలీసులు దర్యాప్తు మొదలుపెట్టారు.. అయితే ఈ తీగను తెలంగాణలో లాగితే ఐదు రాష్ట్రాల్లో డొంక కదిలింది.. 95 కోట్ల స్కాం బయటపడింది.. అంతేకాదు 81 మంది నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు.. తెలంగాణలో వచ్చిన సైబర్ మోసంపై పోలీసులు దర్యాప్తును మొదలుపెట్టారు.. మోసానికి పాల్పడిన వ్యక్తులు మొత్తం కూడా ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళ, మహారాష్ట్ర, కర్ణాటకలో ముఠాలుగా ఏర్పడ్డారని పోలీసుల విచారణలో తేలింది. ఆంధ్రప్రదేశ్, కేరళ, మహారాష్ట్ర, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల్లో తెలంగాణ సైబర్ బ్యూరో దాడులు నిర్వహించింది. అరెస్టయిన వారిలో 17 మంది ఏజెంట్లు, ఏడుగురు మహిళలు, 58 మంది మ్యూల్ ఖాతాదారులు ఉన్నారు. నిందితుల నుంచి పోలీసులు 84 సెల్‌ఫోన్లతో పాటు 101 సిమ్ కార్డులు, 89 బ్యాంకు పాస్‌బుక్‌లు, చెక్‌బుక్‌లను స్వాధీనం చేసుకున్నారు. ఈ ముఠా సభ్యుల బ్యాంకు ఖాతాల్లో ఉన్న కోట్లాది రూపాయల నగదును సైబర్ సెక్యూరిటీ బ్యూరో అధికారులు ఫ్రీజ్ చేశారు.

ఎన్నాళ్లీ మారణహోమం

దేశ రాజధాని ఢిల్లీలో సోమవారం సాయంత్రం ఎర్రకోట సమీపంలో బాంబు పేలుళ్లు జరిగాయి. ఎర్రకోట సమీపంలోని మెట్రో స్టేషన్ దగ్గర గేట్ 1 వద్ద పార్కింగ్ చేసిన ఓ కారులో పేలుళ్ళు జరిగాయి. ఈ ఘటనలో ఐదు కార్లు పూర్తిగా ధ్వంసమయ్యాయి. సమీపంలో ఉన్న దుకాణాల తలుపులు, కిటికీలు ధ్వంసమయ్యాయి. ఈ ఘటన జరిగిన తర్వాత బాంబ్ స్క్వాడ్ బృందాలతో ఘటన స్థలానికి చేరుకున్నారు. దర్యాప్తు మొదలుపెట్టారు.మొదట్లో ఈ ఘటనలో ఒకరు మృతి చెందినట్లు వార్తలు వచ్చాయి. ఆ తర్వాత చనిపోయిన వారి సంఖ్య ఎనిమిదికి పెరిగింది. పేలుడు ఘటనలో 8 మంది దుర్మరణం చెందారు. పేలుడు వల్ల 20 మంది తీవ్రంగా గాయపడ్డారు. వారి శరీరాలు పూర్తిగా చిద్రమయ్యాయి. గాయపడిన వారిని ఎల్ ఎన్ జీ పీ ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనలో చాలావరకు వాహనాలు ధ్వంసమైనట్టు తెలుస్తోంది.



ఘటనా స్థలంలో దర్యాప్తు బృందాలు విచారణ మొదలుపెట్టాయి. ఈ పేలుడు వెనక ఉగ్ర ఉందేమోనన్న కోణంలో దర్యాప్తును మొదలు పెట్టాయి. ఆదివారం యాంటీ టెర్రరిజం స్క్వాడ్ విస్తృతంగా దాడులు జరిపింది. ఈ దాడుల్లో ఉగ్ర మూలాలు ఉన్న వ్యక్తులను అరెస్ట్ చేసింది. వారిని అరెస్టు చేసిన తర్వాత ఒకరోజు వ్యవధిలో ఈ ఘటన జరగడం విశేషం.ఉగ్రవాదులు మనదేశంలో దాడులు జరపడానికి కుట్రలు పన్నారని యాంటీ టెర్రరిజం స్క్వాడ్ దర్యాప్తులో తేలింది. పలు ప్రాంతాలలో ఉగ్రవాదులను దర్యాప్తు బృందం అధికారులు అదుపులోకి తీసుకున్నారు. ఇది జరిగిన ఒక రోజు వ్యవధిలోనే ఈ దారుణం చోటుచేసుకుంది. దీని వెనుక ఉగ్రవాదులు ఉన్నారని దర్యాదు బృందం అధికారులు అనుమానిస్తున్నారు. లోతుగా దర్యాప్తు మొదలుపెట్టారు. మన దేశంలో గడిచిన వారం రోజుల వ్యవధిలో ఉగ్రవాద వ్యతిరేక పోలీసుల బృందం విస్తృతంగా దాడులు నిర్వహించింది. ఈ దాడుల్లో నలుగురు డాక్టర్లు అరెస్టు అయ్యారు.. వీరి వద్ద నుంచి పోలీసులు ఏకంగా 2900 వందల కిలోల పేలుడు పదార్థాలను, రైఫిళ్ళు, పిస్టల్స్, రిసిన్, అమోనియం నైట్రేట్ వంటి విష పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు.. ఈ పరిణామం జరిగిన గంటల వ్యవధిలోనే ఢిల్లీలో భారీ పేలుడు చోటుచేసుకుంది.వాస్తవానికి ఈ పేలుడు అనేక సంచలన విషయాలను బయటపెట్టింది. ఉగ్రవాద వ్యతిరేక బృందం నలుగు డాక్టర్లను అరెస్ట్ చేసిన తర్వాత.. ఉగ్ర కుట్ర బయటపడింది. ఢిల్లీ ప్రాంతంలోని ఫరీదాబాద్ లో ఆల్ ఫలాయ్ యూనివర్సిటీ లో అధ్యాపకుడిగా పని చేస్తున్న డాక్టర్ ముజమిల్ షకీల్, జమ్మూ కాశ్మీర్ ప్రాంతానికి చెందిన డాక్టర్ ఆదిల్ అహ్మద్ రధర్, గుజరాత్ లోని డాక్టర్ అహమ్మద్ మోహియుద్దీన్ సయ్యద్, ఉత్తరప్రదేశ్ రాష్ట్ర చెందిన మహిళ డాక్టర్ ను ఉగ్రవాద వ్యతిరేక పోలీసుల బృందం అరెస్ట్ చేసింది.. జమ్ము కాశ్మీర్, ఫరీదాబాద్ ప్రాంతాలలో పోలీసులు సంయుక్తంగా ఆపరేషన్ నిర్వహించారు.. ఇందులో ఏకంగా నలుగురు పట్టు పడ్డారు. సమాజంలో వీరిని ఎవరు కూడా అనుమానించారనే ఉద్దేశంతోనే ఉగ్రవాద సంస్థలకు నిత్యం అందుబాటులో ఉండేవారు. దేశవ్యాప్తంగా దాడులకు ప్రణాళిక రూపొందించారు.అరెస్ట్ అయిన వైద్యులు జైషే ఏ మహమ్మద్, అన్సార్ గజ్వతుల్ హింద్ అనే ఉగ్రవాద సంస్థలతో సంబంధం ఉన్నట్టు విచారణలో తేలింది. డాక్టర్ కాబట్టి ఎవరూ అనుమానించరనే ఉద్దేశంతోనే వీరు ఉగ్రవాద సంస్థలకు టచ్ లో ఉండేవారని తెలుస్తోంది. ఇక అరెస్టు అయిన వారిలో ఇద్దరు డాక్టర్లు 2018 2021 కాలంలో భారత భద్రతా దళాల దాడిలో గాయపడిన ఉగ్రవాదులకు చికిత్స అందించారని తెలుస్తోంది.. ఇక ఇదే క్రమంలో ఇంటెలిజెన్స్ వర్గాలు ఈ మాడ్యూల్ మొత్తాన్ని జాగ్రత్తగా పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది.. ఢిల్లీ ఎర్రకోట వద్ద జరిగిన పేలుడు కూడా ఉగ్రదాడి అని అనుమానాలు వ్యక్తమౌతున్న నేపథ్యంలో.. ఈ నలుగురు పట్టుబడ్డారు.దేశ రాజధానిలో పేలుడు జరిగిన నేపథ్యంలో ఈ ఘటన సంచలనంగా మారింది.సరిగ్గా ఆదివారం ఆముదంతో విషయం తయారు చేసే వందల మందిని చంపడానికి కుట్ర చేసిన హైదరాబాద్ ఉగ్రవాది సయ్యద్ అహ్మద్ మోహియుద్దీన్, మరో ఇద్దరు ఐసిస్ సానుభూతిపరులను గుజరాత్ ఏటీఎస్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఆ ఘటన జరిగిన ఒక రోజు వ్యవధిలోనే ఈ దారుణం చోటు చేసుకోవడం గమనార్హం.

ఆముదం గింజలను ప్రాసెస్ చేసి.. మిగిలిపోయిన వ్యర్థాలతో అత్యంత ప్రమాదకరమైన రైసిన్ అనే విష రసాయనాన్ని తయారు చేశారు. ఈ వ్యవహారం దర్యాప్తు బృందం అధికారుల విచారణలో తేలింది. గుజరాత్ యాంటీ టెర్రరిస్ట్ స్క్వాడ్ ఇటీవల ముగ్గురు ఉగ్రవాదులను అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. వీరు దేశవ్యాప్తంగా ఉగ్రదాడులకు కుట్ర చేశారని భద్రతా అధికారులు తెలిపారు. ఈ నేపథ్యంలో నిఘా వర్గాలు హెచ్చరికలు జారీ చేశాయి. భారత్ చుట్టూ ఉగ్రవాదాన్ని విస్తరించేందుకు పాకిస్తాన్ కుట్రలు చేస్తోందని పేర్కొన్నాయి. అందులో భాగంగా భారత సరిహద్దు దేశాలైన నేపాల్, బంగ్లాదేశ్‌లోని పలు ప్రాంతాల్లో.. ఉగ్ర స్థావరాలు, శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపాయి. భారత సరిహద్దులకు కొన్ని కిలోమీటర్ల దూరంలో ఉగ్ర నివాసాలన ఏర్పాటు చేయడానికి సన్నాహాలు చేస్తున్నట్లు చెప్పాయిఆపరేషన్ సిందూర్ తర్వాత ఉగ్ర స్థావరాల ఏర్పాటు మరింత వేగవంతమైనట్లు జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. అయితే ఉగ్రవాద ట్రైనింగ్ తీసుకునే వారి కోసం బంగ్లాదేశ్, నేపాల్‌లోని కొన్ని ప్రాంతాల్లో శిక్షణ శిబిరాలు, నివాస సముదాయాలు ఏర్పాటు చేస్తున్నాయని తెలిపాయి. కాగా, ఇటీవల బంగ్లా, నేపాల్ సరిహద్దుల్లో ఉన్న పలు రాష్ట్రాల్లో ఉగ్రవాద అనుమానితులను భద్రతా సంస్థలు అరెస్ట్ చేశాయి.

ఈ నేపథ్యంలో ఈ హెచ్చరికలు ఆందోళన కలిగిస్తున్నాయి. అయితే భారత సరిహద్దు ప్రాంతాల్లో భద్రత పెంచినట్లు నిఘా వర్గాలు పేర్కొన్నాయి. అంతేకాకుండా బంగ్లా, నేపాల్‌లలో విదేశీ నిధులతో నిర్మితమవుతున్న పలు ప్రాజెక్టులపై కూడా ఇంటెలిజెన్స్ వర్గాలు నిఘా పెట్టినట్లు తెలిపాయి.లష్కరే తొయిబా, జైషే మహమ్మద్‌లు సమన్వయ దాడులకు సిద్ధమవుతోన్నట్టు ఇటీవల నిఘా వర్గాలు గుర్తించాయి. ఈ ఏడాది సెప్టెంబర్ నుంచి ఉగ్రవాద సంస్థలు చొరబాట్లు, గూఢచర్యం, సరిహద్దు లాజిస్టిక్స్ కార్యకలాపాలను గణనీయంగా పెంచాయని వెల్లడించాయి. తాజాగా మళ్లీ.. లష్కరే తోయిబా, జైషే మహమ్మద్ నేపాల్‌లో తమ సంస్థలను విస్తరించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు నిఘా వర్గాలు హెచ్చరించడం గమనార్హం. అల్‌ఖైదా, ఐసిస్ గత ఐదు నెలలుగా బంగ్లాదేశ్‌లో తమ కార్యకలాపాలను విస్తరించడానికి ప్రయత్నాలు వేగవంతం చేస్తున్నట్లు పేర్కొన్నాయి. అందులో భాగంగా పాక్‌లోని పలు ప్రాంతాల నుంచి బంగ్లాదేశ్‌కు, నేపాల్‌కు నిరంతరం ఉగ్రవాదుల వలసలు కొనసాగుతున్నాయని తెలిపాయి. అయితే ఆ ప్రాంతాల్లో ఉగ్రవాద శిబిరాల నిర్మాణానికి టర్కీ (తుర్కియే) నుంచి నిధులు అందుతున్నట్లు నిఘా సంస్థలు గుర్తించినట్లు తెలుస్తోంది.గతేడాది మహమ్మద్ యూనస్ నేతృత్వంలో బంగ్లాదేశ్‌లో తాత్కాలిక ప్రభుత్వం ఏర్పాటు అయింది. అప్పటి నుంచి భారత్ వ్యతిరేక శక్తులకు బంగ్లా వేదికగా మారింది. మహమ్మద్ యూనస్ సారథ్యంలో ఈ వ్యతిరేక కార్యకలాపాలు సాగుతున్నాయి. దీంతో పాకిస్తాన్ ఉగ్రవాదులకు బంగ్లాదేశ్ కొత్త గమ్యస్థానంగా మారిపోయింది. ఇటీవల భారత్‌కు చెక్ పెట్టేలా పాకిస్తాన్ మాస్టర్ ప్లాన్ వేసింది. బంగ్లాదేశ్ జనపనార ఉత్పత్తుల దిగుమతులపై భారత్ ఆంక్షలు విధించిన కొన్ని రోజులకే.. తన కరాచీ పోర్ట్‌ను వినియోగించుకునేందుకు బంగ్లాదేశ్‌కు పాకిస్తాన్ బంపరాఫర్ ఇచ్చింది. దాదాపు 20 ఏళ్ల తర్వాత జరిగిన ఉమ్మడి ఆర్థిక కమిషన్ సమావేశంలో ఇరు దేశాలు ఈ నిర్ణయానికి వచ్చాయి.

మరణం తర్వాత ఏమిటి?

ఇది చాల మందికి ఉన్న సందేహం.
మనం మనకు శరీరం ఉన్నంతవరకు దాని గురించి పెద్దగా ఆలోచించము. ఎవరైనా చనిపోతే అప్పుడు నేను ఇంక బతికే ఉంటాను అని అనుకొని ఊరికే ఉండిపోతాము. ఇంకా కొందరు అయితే ఆత్మ ఇక్కడే తిరుగుతూ ఉంటుంది అని మరికొందరు స్వర్గానికో లేక నరకానికో తీసుకొని వెళ్లి ఉంటారని ఇలా ఎన్నో ఊహాగానాలు. కాని నిజంగా ఏమో మాత్రం ఎవరికీ తెలియదు.

జయభేరి ఆధ్యాత్మిక శీర్షిక

ఈ మరణం తరువాత ఏమిటి అన్న సందేహానికి జవాబు 'కఠోపనిషత్తు' లో తెలుపబడింది. నచికేతుడు యమధర్మరాజును మూడు వరాలు అడుగుతాడు అందులో ఒకటి మరణం తరువాత ఏమి జరుగుతుంది. అప్పుడు యమధర్మరాజు నచికేత ఇది చాల సూక్ష్మమైన విషయం. ఇది కాక ఏదైనా వేరే వరం కోరుకోమని అంటాడు. కాని నచికేతుడు పట్టుబడుతాడు.నాకు మృత్యువు తరువాత ఏమి జరుగుతుందో నీ ద్వారానే తెలుసుకోవాలి అని అంటాడు. అప్పుడు యమధర్మరాజు, ఓ నచికేత నీకు సనాతనము అయిన బ్రహ్మాన్ని గురించి మరియు చనిపోయిన తరువాత ఆత్మ ఏమవుతుందో కూడా చెబుతాను. ఇప్పుడు దాని గురించి తెలుసుకుందాం.

యమధర్మరాజు చెప్పినట్లు ఇది నిజంగా చాల సూక్ష్మమైన విషయం. మనిషి పుట్టినప్పటినుంది ఏవేవో పనులు చేస్తూ కాలాన్ని వెళ్ళదీస్తూ వుంటాడు. అయితే తను ఏమి సాధించాలి నేను ఎందుకు పుట్టాను అని మాత్రం ఆలోచించడు. ఎదో మంచి జీవితం మంచి భార్యా తరువాత పిల్లలు వీటితోనే సతమతమవుతూ తాను ఎందుకు పుట్టానో కూడ తెలుసుకునేంత సమయం లేదు. కాని ఎదో ఒక రోజు నువ్వు కాదన్న ఎవరు కాదన్న మరణం మాత్రం నీ వెనకే వుంటుంది, అది ప్రతి ఒక్కరి జీవితంలో సంభవిస్తుంది. దీనిని కూడ మనం గమనించే పరిస్తితులలో ఉండము. మరణం తరువాత ఏమి జరుగదు. నువ్వు నీ తల్లి కడుపులో నుండి వచ్చేటప్పుడు వెంట తెచ్చుకున్న నీ పాపపుణ్యాలను సమూలంగా నిర్మూలించుకొని వుంటే నీవు (అంటే ఆత్మ) పరమాత్మునిలో అంటే పరమాత్ముని సాగరంలో విలీనం అవుతావు లేకపోతే నీ కర్మల అనుసారంగా నీవు ఒక సూక్ష్మ శరీరాన్ని ధరించి, సత్కర్మలు (మంచి పనులు) చేసి వుంటే స్వర్గానికి లేక దుష్కర్మలు (చెడ్డపనులు) చేసి వుంటే నరకానికి వెళతావు. దీనిని ఎవరు ఆపలేరు. ఒకవేళ నువ్వు ఈ శరీరంతో ఉన్నప్పుడు భగవంతుని జ్ఞానాన్ని గ్రహించి ఉంటే కొద్దిగలో కొద్దిగా తెలుసుకొని వుంటే నీకు మరల మనిషికి ఏడు జన్మలు వస్తుంది అది ఒక మంచి యోగుల కుటుంబంలో.ఇందులో ఎటువంటి సందేహం అవసరంలేదు. . అట్లా కాక సంపూర్ణంగా జ్ఞానాన్ని గ్రహించి మనస్సును బుద్ధిని అదుపులో వుంచుకొని యోగాన్ని అవలంబించి అన్ని కర్మలను తొలగించుకొని నువ్వు విముక్తుడవు అయి వుంటే మాత్రం నువ్వు (ఆత్మ) ఆ శంభాల అమ్మలో ఐక్యం అవుతావు.ఇందులో ఎటువంటి సందేహం అవసరం లేదు.

కాని మనకు తెలియదు మన కర్మలు అన్నియు అయిపోయినయో లేదో. కావున మనం మన ఈ స్థూల శరీరంను ధరించి ఉండగానే ఎటువంటి సందేహం లేకుండా ముక్తిని పొందే ఒక సదవకాశం వుంది. ఆ విధంగా మనం శరీరంతో ఉండగానే మనకు మరల జన్మలు రావు అని మనం నిశ్చింతగా ఉండాలంటే దానికి మనం చేయవలసిన పని శంభాల సాధన (ధ్యానం) చేసి ఆ భగవంతునిని ఈ శరీర హృదయంలో సాక్షాత్కరించుకోవడమే. ఇది చేస్తే మనకు ఇంకా ఎటువంటి సందేహాలు వుండవు. అప్పుడు నీకు తెలియని విషయము అంటూ ఈ లోకంలో ఏది ఉండదు. అంటే అప్పుడు నీవు ఎవరు, దేవుడు ఎవరు, ఈ ప్రకృతి ఏంటి, అసలు ఇంతగా మభ్య పెడుతున్న ఈ మనస్సు ఏమిటి అన్న ప్రతి సందేహం తీరిపోతుంది. అప్పుడు తెలుస్తుంది మనస్సు అనేదే లేదు, మనస్సు అనేదే ఒక భ్రమ అని . అది తెలుసుకోవాలంటే మనం అందరం చేయవలసిన పని ఆ బ్రహ్మాండ కోటి తల్లి ఆ శంభాల మాత (పరమాత్మను) మన హృదయంలో దర్శించుకోవడమే. ఈ విధంగా మరణించిన తరువాత వారు సంపాదించుకున్న జ్ఞానాన్ని అనుసరించి వారికీ మరల యేయే జన్మలు అనేది వారి మీదనే ఆధారపడి వుంటుంది. కొన్ని జీవాత్మలు శరీరం కోసం గర్భంలో ప్రవేసిస్తాయి. అసలు మనిషి జీవిత లక్ష్యమే భగవంతునిని పొందడం అంటే జ్ఞానాన్ని గ్రహించి అమ్మా తత్వాన్ని అందరికి తెలియపరచి ఆయనను నిరంతరం భక్తి శ్రద్ధలతో స్మరిస్తూ ఆ శంభాల తల్లినీ హృదయంలో సాక్షాత్కరించుకోవడమే మనిషి పుట్టుక యొక్క లక్ష్యం. ఇదియే గమ్యం ఇదియే శాశ్వతం. అసలు మనం పుట్టింది కూడ ఇందుకే.

Dr. హరి హర నాద రాజు
శంబాలా 360 సోలుషన్స్
9177 445 591
www.shambala360solutions.com

పిఏసిఎస్ ఆధ్వర్యంలో దాన్యం కొనుగోలు కేంద్రం

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి

జయభేరి, పరకాల, నవంబర్ 11:

గత పది సంవత్సరాలుగా ఎన్నడూ లేని విధంగా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం సన్న వడ్లకు 500 రూపాయలు బోనస్ను ప్రకటించడం ద్వారా అత్యధికంగా రైతులు వరి ధాన్యాన్ని సాగు చేస్తున్నారు. రైతులు పండించిన పంటను 17 తేమశాతానికి మించకుండా ప్రభుత్వం ద్వారా కేటాయించబడిన టువంటి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో మీరు అమ్ముకున్నట్లయితే సన్న వడ్లకు 2389 తో పాటు 500 రూపాయల బోనస్ కలిపి 2889 రూపాయలు డైరెక్ట్ గా మీ ఖాతాలో జమ చేయడం జరుగుతుంది. రైతును రాజుగా చేయడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ముఖ్య ఉద్దేశం. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నటువంటి ఆర్డీవో నారాయణ, పరకాల ఎమ్మార్వో విజయలక్ష్మి పరకాల ట్రైనింగ్ ఎంపీడీవో విమల, పరకాల ఏపీవో ఇందిర, పరకాల ఎస్ హెచ్ ఓ క్రాంతి కుమార్, అగ్రికల్చర్ ఆఫీసర్ శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దేవేందర్రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ సోదా అనిత రామకృష్ణ, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ బొమ్మకంటి రుద్రమదేవి, బుడిమే రాజయ్య, పెండ్యాల కుమారస్వామి, నల్లెల కుమార్ స్వామి, తాజా మాజీ కౌన్సిలర్స్ ఏకు రాజు, నల్లెల్ల కుమారస్వామి మార్క రఘుపతి, ఒంటేరు చిన్న సారయ్య, బండి సదానందం, మాజీ ఎంపిటిసిలు పర్నేం మల్లారెడ్డి, కొత్తపల్లి రవి, పరకాల మండల కాంగ్రెస్ సమన్వయ కమిటీ సభ్యులు దుబాసి వెంకటస్వామి, ఒంటేరు రామ్మూర్తి, మడికొండ సంపత్, మడికొండ శ్రీను, నడికుడ మండల సమన్వయ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు దావు పరమేశ్వర్, మచ్చ సుమన్, ఎండి. అలీ, బొచ్చు భాస్కర్, చంద్రమౌళి, రాములు, వివిధ అనుబంధ సంఘ నాయకులు, హమాలీ దాదువాయి సోదరులు ముఖ్యంగా రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మొదటిపేజీ తరువాయి

పేలుళ్ల సూత్రధారులను వదిలిపెట్టం

థింపూలో మాట్లాడుతూ.. ఈ వ్యాఖ్యలు చేశారు. "ఈ పేలుళ్ల వెనుక ఉన్న కుట్రను మన దర్యాప్తు సంస్థలు ఛేదిస్తాయి. సూత్రధారులను వదిలిపెట్టే ప్రసక్తే లేదు. బాధ్యులైన ప్రతి ఒక్కరినీ న్యాయస్థానం ముందు నిలబెడతాం" అని మోదీ స్పష్టం చేశారు. ఢిల్లీ ఘటన తనను తీవ్రంగా కలచివేసిందని, ఎంతో భారమైన హృదయంతో ఇక్కడికి వచ్చానని ప్రధాని ఆవేదన వ్యక్తం చేశారు. "నిన్న సాయంత్రం జరిగిన ఈ భయానక ఘటన అందరినీ విషాదంలోకి నెట్టింది. బాధిత కుటుంబాల దుఃఖాన్ని నేను అర్థం చేసుకోగలను. ఈ కష్ట సమయంలో యావత్ దేశం వారికి అండగా నిలుస్తుంది" అని ఆయన భరోసా ఇచ్చారు. ఈ ఘటనపై దర్యాప్తు చేస్తున్న అన్ని ఏజెన్సీలతో తాను రాత్రంతా టచ్‌లోనే ఉన్నానని ప్రధాని వెల్లడించారు.

కొమ్మపల్లి గురకుల పాఠశాలలో కవిత

వాల్ లేదని అన్నారు. విద్యార్థులకు మినిమమ్ ఫెసిలిటీస్ లేవు. హాస్టల్ ఉంది. కానీ క్లాస్ రూమ్, స్కూల్ లేదు. పిల్లలు పడుకునే చోటే చదవు కోవటమనేది దారుణం. చాలా దయనీయం. శానిటేషన్ కోసం కూడా పిలిస్తే ఇద్దరే వర్కర్లు వచ్చినట్లు తెలిసింది. 450 మంది పిల్లలు ఉన్న చోట ఇద్దరే వర్కర్లు బాత్ రూమ్స్ క్లీన్ చేయటం బాధాకరం. పిల్లలకు ధోబీ లేదు. వాళ్ల పనులు వాళ్లే చేసుకుంటున్నారు. స్కూల్ కు సంబంధించి 5 ఎకరాలు స్థలం ఉండేది. దాదాపు 2 ఎకరాలు ఎన్ క్రోచ్ మెంట్ అయ్యింది. పూర్తిగా స్థలాన్ని పంచనామా చేసి ఎన్ క్రోచ్ మెంట్ అయిన ల్యాండ్ ను గుర్తించాలని కలెక్టర్ ను కోరుతున్నా. అదే విధంగా స్కూల్ కు కాంపౌండ్ వాల్ నిర్మించాలి. స్కూల్ భవనం కట్టేందుకు కూడా టెండర్లు పిలవాలి. విద్యార్థులకు ఫుల్ టైమ్ ధోబీ ఉండాలి. పౌష్టికాహారం లోపం కూడా ఉన్నట్లు తెలిసింది. పిల్లలకు రెగ్యులర్ గా హెల్త్ క్యాంప్ లు నిర్వహించాలి. ఇక్కడి విద్యార్థులు ఆటల్లో ముందున్నారని తెలిసింది. వారిని ఆ దిశగా ఎంకరేజ్ చేస్తూ సౌకర్యాలు కల్పించాలని ఆర్డీవో, కలెక్టర్ ను కోరుతున్నా. చిన్న గది ఉన్న సరే వంట వాళ్లు, మిగతా వర్కర్లు పిల్లల కోసం ఎంతో కష్టపడుతున్నారు. హాస్టల్స్ లో రాత్రి పూట టీచర్లకు డ్యూటీ వేస్తున్నారు. దాని కారణంగా టీచర్లు అలిసి పోతున్నారు. హాస్టల్స్ లో నైట్ డ్యూటీ కోసం వేరే సిబ్బందిని నియమించాలని అన్నారు.

ముగిసిన ఉప ఎన్నిక పోలింగ్

సాయంత్రం 6 గంటల వరకు 48 శాతం పోలింగ్ నమోదైనట్లు అధికారులు తెలిపారు. జూబ్లీహిల్స్ పోలింగ్ ముగిసింది. పలు సర్వే సంస్థలు తమ ఎగ్జిట్ పోల్స్ ద్వారా విజేతను ప్రకటించాయి. అన్ని సంస్థలు కాంగ్రెస్ విజయం సాధిస్తుందని వెల్లడించాయి. దాదాపు 47 నుంచి 48 శాతం ఓటింగ్‌తో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం సాధిస్తారని పేర్కొనగా.. రెండో స్థానంలో 41 శాతం ఓట్లతో బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత నిలవనుందని వెల్లడించాయి. ఇక కాంగ్రెస్ అభ్యర్థి బీఆర్ఎస్ అభ్యర్థిపై 15 వేల నుంచి 20 వేల ఓట్ల మెజారిటీతో గెలువబోతున్నట్లు కాంగ్రెస్ పార్టీ తన అధికారిక ట్విట్టర్ హ్యాండిల్లో పోస్ట్ చేశారు. తుది విజేతను నిర్ణయించే ఓట్ల లెక్కింపు ఈ నెల 14న జరగనుంది. తెలంగాణ రాజకీయంపై ప్రభావం చూపనున్న జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నిక పోలింగ్ ప్రక్రియ సాయంత్రం 6 గంటలకు ముగిసింది. 4.01 లక్షల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి అవకాశం లభించింది. ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ (బీఆర్ఎస్) మరణంతో అనివార్యమైన ఈ ఉప ఎన్నికలో మొత్తం 58 మంది అభ్యర్థులు బరిలో ఉన్నప్పటికీ, ప్రధాన పోరు మాత్రం ముగ్గురి మధ్యే నడిచింది. బీఆర్ఎస్ తరఫున దివంగత ఎమ్మెల్యే భార్య మాగంటి సునీత, కాంగ్రెస్ పక్షాన నవీన్ యాదవ్, భారతీయ జనతా పార్టీ (భాజపా) నుంచి లంకల దీపక్‌రెడ్డి తలపడ్డారు. ఈ పోలింగ్ సరళి మూడు ప్రధాన పార్టీలకు అత్యంత ప్రతిష్టాత్మకంగా మారింది. జూబ్లీహిల్స్ చరిత్రను పరిశీలిస్తే.. ఇక్కడ పోలింగ్ శాతం ఎప్పుడూ తక్కువగా ఉంటుంది. గత ఎన్నికల్లో (2023) 47.58% ఓట్లు మాత్రమే పోలయ్యాయి. ఈ ఉప ఎన్నికలో పోలింగ్ సుమారుగా 50 శాతానికి పైగా నమోదు అవ్వనున్నట్లు అధికారులు ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ 47.16 శాతంగా నమోదు కాగా.. ప్రస్తుతం క్యూ లైన్లో ఉన్నవారికి ఓటు వేసేందుకు అవకాశం కల్పించారు. దీంతో ఈ పోలింగ్ శాతం పెరిగే అవకాశం ఉంది. ఈ పోలింగ్ శాతం ఏ పార్టీకి లాభిస్తుందనే అంశంపై రాజకీయ విశ్లేషకులు దృష్టి పెట్టారు. సాధారణంగా తక్కువ పోలింగ్ పట్టణ ప్రాంతాల్లో అధికార వ్యతిరేక ఓటును ప్రభావితం చేయవచ్చని ఒక వాదన ఉండగా, సంప్రదాయ ఓటు బ్యాంకు బలంగా ఉన్న పార్టీకి మేలు చేస్తుందనే అభిప్రాయం కూడా ఉంది.

ఏసీబీ వలలో డీటీ

జయభేరి, కర్నూలు:

డోన్ పట్టణంలోని ఎమ్మార్వో కార్యాలయంపై ఏసీబీ అధికారులు మంగళవారం ఆకస్మికంగా దాడులు నిర్వహించారు. ఓ రైతు పొలం సమస్య పరిష్కారానికి డోన్ డిప్యూటీ తహశీల్దార్ సునీల్ రాజు రూ.35,000 లంచం డిమాండ్ చేసినట్లు సమాచారం. రైతు ఫిర్యాదు మేరకు ఏసీబీ అధికారులు ముందస్తు ఏర్పాట్లు చేసి దాడి చేశారు. లంచం తీసుకుంటుండగా సునీల్ రాజును రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు.

ఫార్మాసిటీలో సైబర్ క్రైమ్ పై పోలీస్ శాఖ అవగాహన కార్యక్రమం

జయభేరి, పరవాడ:

పరవాడ పోలీస్ స్టేషన్ పరిధిలోని లారస్ ల్యాబ్స్ యూనిట్ -1 మరియు యూనిట్ -3లో కంపెనీ ఉద్యోస్తులకు సైబర్ క్రైమ్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులకు డిజిటల్ అరెస్ట్, ఫేక్ ఇన్వెస్ట్మెంట్ యాప్స్, వర్క్ ఫ్రం హోం ఆఫర్స్, లింకులు లేదా ఏపీకే ఫైల్స్ ద్వారా జరిగే మోసాలు వంటి సైబర్ నేరాల గురించి వివరంగా తెలియజేశారు. నేరస్థులు కాల్స్ ద్వారా బెదిరింపులు చేయడం, తప్పుడు లింకులు పంపడం లేదా ఆన్‌లైన్ జాబ్ ఆఫర్స్ రూపంలో మోసం చేసి చివరికి బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు దోచుకునే విధానాలపై స్పష్టంగా వివరించారు.

ఉద్యోగులు ఇటువంటి మోసాలకు గురి కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, అనుమానాస్పద లింకులు లేదా యాప్స్ క్లిక్ చేయవద్దని సూచించారు. ఒకవేళ ఎవరు సైబర్ మోసానికి గురైనట్లయితే తక్షణమే 1930 హెల్ప్‌లైన్ నంబర్ కు కాల్ చేసి, వారి బ్యాంక్ ట్రాన్సాక్షన్‌ను హోల్డ్‌లో ఉంచి, నష్టాన్ని నివారించుకోవచ్చని వివరించారు.

ఈ అవగాహన కార్యక్రమంలో లారస్ యూనిట్ -1, యూనిట్ -3 సంస్థలకి చెందిన 300 మందికి పైగా ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పరవాడ సిఐ ఆర్. మల్లికార్జునరావు, ట్రైనింగ్ వుమెన్ ఎస్ఐ విజయకుమారి, లారస్ ల్యాబ్స్ ఎచ్ ఆర్ జి ఎమ్ కృష్ణకుమార్, మేనేజర్ జె చంద్ర శేఖర్, పి. సోమేశ్వర రావు, శంకర్ రావు, జగన్ మోహన్, పోలీస్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఏబీవీపీ నూతన నగర కమిటీ ఎన్నిక

జయభేరి, దేవరకొండ :

దేవరకొండ లో మంగళవారం అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) నూతన నగర కమిటీ ఎన్నిక జరిగింది. ఈ సందర్భంగా నూతన నగర కార్యదర్శిగా పగిళ్ల విక్రమ్ ఎన్నికయ్యారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నల్గొండ జిల్లా కన్వీనర్ జినుకుంట్ల జయంధర్ పాల్గొని మాట్లాడుతూ.. జాతీయ పునర్నిర్మాణం అనేది కేవలం ప్రభుత్వ విధానాలతో సాధ్యం కాదు. ప్రతి యువకుడు తన జీవితంలో ఆచరణ ద్వారా దేశం కోసం కృషి చేసినప్పుడే అది సాధ్యమవుతుంది.

అదే ఏబీవీపీ సంకల్పం అని అన్నారు. నూతనంగా కమిటీలో ఎన్నికైన వారు నూతన దేవరకొండ నగర కార్యదర్శిగా పగిళ్ల విక్రమ్ జాయింట్ సెక్రెటరీగా యలమల హేమ సుందర్, జి శివరామ రాజు, కె సునీత రాథోడ్, యు ప్రవళిక వైస్ ప్రెసిడెంట్ గా ఆర్ సంధ్య, అలేఖ్య, ఆర్ అరవింద్, జి అరవింద్ నగర్ గర్ల్స్ కన్వీనర్ తోట అంకిత, గర్ల్స్ కో కన్వీనర్ వస్కుల కావ్య, ఆర్ మౌనిక నగర సోషల్ మీడియా కన్వీనర్ ఎస్ బన్నీ స్టూడెంట్ ఫస్ట్ డెవలప్మెంట్ (SFD) కన్వీనర్ ఏ శివ, సిద్దు స్టూడెంట్ ఫర్ సేవ (SFS) కన్వీనర్ ఎన్ వరుణ్, వినోద్ నగర కార్యవర్గ సభ్యులు పి రామ్, హనుమంత్, నరసింహ, కిరణ్ కుమార్, సంతోష్, మనీ, గాయత్రి, సౌజన్య, కీర్తన, సునీత, సంధ్య, మౌనిక తదితరులను ఎన్నుకోవడం జరిగింది నూతన నగర కమిటీకి ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్గొండ విభాగ్ హాస్టల్స్ కన్వీనర్ యలమల గోపిచంద్, ఐత రాజు కొండల్, భరత్, ఈశ్వర్ సహా పలువురు ఏబీవీపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి పౌరుడు తన ఓటు హక్కును వినియోగించుకోవాలి

భారతీయ జనతా పార్టీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డితో కలిసి పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి

జయభేరి, హయత్ నగర్ :

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల సందర్భంగా హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి, భారతీయ జనతా పార్టీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డితో కలిసి పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ సరళిని పరిశీలించారు. ప్రతి బూత్ వద్ద పోలింగ్ శాంతియుతంగా జరుగుతున్న విధానాన్ని ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో ముఖ్యమని, ప్రతి పౌరుడు తన ఓటు హక్కును వినియోగించడం ద్వారా మంచి నాయకత్వాన్ని ఎన్నుకోవచ్చని తెలిపారు. ఉదయం నుండి మధ్యాహ్నం వరకు పోలింగ్ శాతం మందకొడిగా కొనసాగినప్పటికీ, ప్రజలు పెద్ద ఎత్తున బయటకు వచ్చి తమ ఓటు హక్కును వినియోగించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రజలు రాజకీయ ఒత్తిళ్లకు లోనుకాకుండా స్వేచ్ఛగా, నిస్పాక్షికంగా ఓటు వేయాలని, ఇది ప్రజాస్వామ్య బలాన్ని పెంచుతుందని అన్నారు. పోలింగ్ కేంద్రాలలో పద్ద ఏర్పాటు చేసిన సౌకర్యాలను, పరిశీలించి అధికారులతో మాట్లాడారు. ప్రజల సౌకర్యార్థం అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. భారత రాజ్యాంగం ఇచ్చిన ఓటు హక్కు ప్రతి పౌరుడి గౌరవ చిహ్నమని, 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు తప్పనిసరిగా తమ ఓటు హక్కును వినియోగించాలని కార్పొరేటర్ తెలిపారు. మొత్తానికి ప్రజాస్వామ్య పండుగగా భావించే ఈ ఎన్నికల్లో అందరూ చురుకుగా పాల్గొని అధిక శాతంలో పోలింగ్ నమోదు చేయాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రంగారెడ్డి జిల్లా అర్బన్ ప్రధాన కార్యదర్శి బండారి భాస్కర్, నాయకులు జక్కిడి ప్రభాకర్, షకీల్ మిర్జా, బొంగు రఘు, లింగోజిగూడ డివిజన్ అధ్యక్షులు కిరణ్ కుమార్, ఇతర నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

దుర్గామల్లేశ్వరి స్వామి దేవస్థానంలో దొంగతనం

జయభేరి, పరవాడ:

పరవాడ పోలీస్ స్టేషన్ పరిధిలోని పెదముషిడివాడ వద్ద ఉన్న దుర్గా మల్లేశ్వరి స్వామి దేవస్థానంలో నిన్న రాత్రి గుర్తు తెలియని దొంగలు ఆలయానికి ప్రవేశించి వెండి కిరీటం, వెండి నాగభూషణం, వెండి గ్లాస్, వెండి చేతులు మరియు రూ.3,000 నగదు దొంగతనం చేసినట్లు పరవాడ పోలీస్ స్టేషన్లో కేసు నోమోదు చేశారు దొంగిలించబడిన వెండి బరువు సుమారు 1200 గ్రాములుగా అంచనా ఉంటుంది అని కేసులో తెలిపారు. ఈ ఘటనపై పరవాడ పోలీస్ స్టేషన్లో దొంగతనం కేసు నమోదు చేసి సంఘటనా స్థలాన్ని సందర్శించి క్లూస్ టీం ఆధ్వర్యంలో ఆధారాలు సేకరించగా, దొంగలను గుర్తించేందుకు ప్రత్యేక బృందం ఏర్పాటు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్టు సీఐ మల్లికార్జున రావు తెలిపారు.

ప్రభుత్వ పెన్షనర్స్ భవన నిర్మాణమునకు విరాళము

జయభేరి, దేవరకొండ :

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం దేవరకొండ భవన నిర్మాణమునకు ఈ రోజు తమ లైఫ్ సర్టిఫికెట్ సమర్పించుటకు వచ్చిన పెన్షనర్స్ శ్రీమతి కోన యాదమ్మ తన కోడలు శ్రీమతి కోన శెశికళతో కలిసి భవన నిర్మాణ నిధికి రూ. 10,116 విరాళం ప్రకటించి రూ.2,000 అందజేసినారు రిటైర్డ్ సబ్ ఇన్స్పెక్టర్ సపావత్ నందులాల్ రూ. 5,000 భవన నిర్మాణ నిధికి కార్యదర్శి, కోశాధికారి అంకం చంద్రమౌళి, పంగునూరు లింగయ్య కు అందజేసినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా సంఘం సభ్యులు భవన నిర్మాణమునకు విరాళాలు అందజేయడం సంతోషాన్ని కలిగిస్తుంది అన్నారు. త్వరలో పూర్తిచేసి వాడుకలోకి తెస్తాము అన్నారు. ఈ కార్యక్రమంలో సహా అధ్యక్షులు గంగిడి దామోదర్ రెడ్డి, సంయుక్త కార్యదర్శి వనం బుచ్చయ్య, జిల్లా కార్యదర్శి కంచర్ల నారాయణ రెడ్డి, కార్యనిర్వాహక కార్యదర్శి మహమ్మద్ యూసఫ్ షరీఫ్, గుమ్మడపల్లి కోటయ్య, తాడూరు సత్యం, అలంపల్లి శ్రీనివాసులు, మౌలానా, బొల్లెద్దు లక్ష్మయ్య, కర్నాటి సత్యనారాయణ, లక్ష్మనాచారి తదితరులు పాల్గొన్నారు.

జాగృతి చీఫ్ కల్వకుంట్ల కవితకు ఆహ్వానం

జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్

జయభేరి, దేవరకొండ :

జాగృతి చీఫ్ కల్వకుంట్ల కవితకు ఆహ్వానం పలికిన జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ దేవరకొండ నియోజకవర్గం లో ముదిగొండ చౌరస్తాలో జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ను బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ కలిసి శాలువాతో సత్కరించి ఆహ్వాన స్వాగతం పలికారు ఈ సందర్భంగా జాగృతి అధ్యక్షురాలు కవితకు 42% బీసీ రిజర్వేషన్లు విద్యా ఉద్యోగం రాజకీయ రంగంలో మాకు మద్దతుగా ఉంటూ రిజర్వేషన్ సాధించేవరకు మీ సహాయ సహకారాలు ఉండాలని కోరారు తర్వాత ఆమె వెంట కొమ్మేపల్లి గ్రామంలో ఉన్నటువంటి గిరిజన బాలుర స్కూళ్లకు వెళ్లి ఆమెతోపాటు స్కూళ్లలో ఉన్న పలు సమస్యలపై చర్చించి పాలుపంచుకున్నారు. ఈ కార్యక్రమంలో చొల్లేటి భాస్కరాచారి రెడ్డి కోటేశ్వరరావు వరికుప్పల శీను పున్న వెంకటేష్ అప్పం వీరయ్య గడ్డం బిక్షమయ్య పున్న బిక్షమయ్య భాషా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

పరామర్శించిన సోదా రామకృష్ణ

జయభేరి, పరకాల, నవంబర్ 11:

మంగళవారం పరకాల మున్సిపల్ పరది రెండో వార్డులో కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ జిల్లా అధ్యక్షులు బొచ్చు చందర్ సోదరుడు కీ,,శే,,బొచ్చు సారంగపాణి ఇటీవల గుండెపోటుతో మరణించగా వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేసిన పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు సోదా రామకృష్ణ. పరామర్శించిన వారిలో సమన్వయ కమిటీ సభ్యులు మున్సిపల్ మాజీ కౌన్సిలర్స్ ఒంటేరు సారయ్య, నల్లెల్ల అనిల్ కుమార్, మార్క రఘుపతి గౌడ్, ఏకు రాజు, కాంగ్రెస్ నాయకులు బొచ్చు మోహన్, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

స్మార్ట్ పోల్ ఎగ్జిట్ ఫలితాలు

జయభేరి, హైదరాబాద్:

బీహార్ లో తిరిగి బిజెపి కూటమి 78 నుంచి 84 సీట్లు వచ్చే అవకాశం ఉంటుందని సిఫాలాజిస్ట్ శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం ప్రెస్ క్లబ్ లో స్మార్ట్ పోల్ ఎగ్జిట్ ఫలితాలు ప్రకటించారు. జూబ్లీహిల్స్ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ కుమార్ యాదవ్ గెలవబోతున్నట్లు తెలిపారు. సుమారు 12, 400 ఓట్ల తో గెలిచే అవకాశాలు ఉన్నాయని తెలిపారు

ఢిల్లీలో లేడీ డాక్టర్ అరెస్ట్

✍ జయభేరి, న్యూఢిల్లీ, నవంబర్ 11:

ఉగ్రవాద కుట్రల్లో ఒక లేడీ డాక్టర్ కీలక పాత్ర పోషించారు. ఆయుధాలు, రసాయనాలు, నగదును సమీకరించారు. ఉత్తరప్రదేశ్‌కు చెందిన డాక్టర్ షహీనా కీలకపాత్ర పోషించారు. పెద్ద ఎత్తున పేలుళ్లకు అవసరమైన సామాగ్రిని సేకరించిన వ్యవహారంలో ప్రధాన నిందితులు అయిన ముజ్జమిల్, అదీల్, ఒమర్‌లతో షహీనా సన్నిహిత సంబంధాలు పెంపొందించుకుంది. వీరంతా ఒకే ఉగ్రవాద గ్రూపునకు చెందినవారు. ముజ్జమిల్, షహీనా ప్రేమలో కూడా ఉన్నారు. అతని వద్ద భారీ మొత్తంలో ఆయుధాలు, పేలుడు పదార్థాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కాశ్మీర్‌కు షహీనా తరచూ వెళ్లేవారు. ఈ గ్రూప్ కార్యకలాపాలకు ఆర్థిక సహాయం సేకరించేది. మొత్తంలో రూ. 3540 లక్షలు సమీకరించి ఉగ్రవాద కార్యకలాపాలకు ఇచ్చింది. ఫరీదాబాద్‌లో ఆయుధాలు స్వాధీనం చేసుకున్న వాహనం షహీనా పేరుపై నమోదై ఉంది. ఆమెకు పూర్తిగా తెలిసి పనిచేసిందని దర్యాప్తులో తేలింది. ఆమె స్వయంగా కొనుగోలు చేసిన మెటీరియల్స్ ప్లాన్డ్ బ్లాస్ట్‌లకు ఉద్దేశించినవేనని గుర్తించారు. షహీనా, ముజ్జమిల్, ఒమర్ మధ్య ఎన్‌క్రిప్టెడ్ కమ్యూనికేషన్‌లు మెడికల్ వెల్ఫేర్ గ్రూపులు, ఎన్‌జీఓల ద్వారా రూట్ చేశారు. ఇవి తర్వాత అక్రమ డబ్బు బదిలీలకు కవర్‌గా తేలాయి. ఢిల్లీఎన్‌సీఆర్‌లోని అల్ఫలాహ్ నెట్‌వర్క్‌తో షహీనా సంబంధం ఏర్పరుచుకుంది. ఆ నెట్వర్క్ మొత్తం సెల్‌కు కీలక రిక్రూట్‌మెంట్ హబ్‌గా పనిచేసిందని భావిస్తున్నారు. షహీనా తన వైద్య వృత్తిని ఉపయోగించుకుని, భద్రతా పరిశీలనల నుంచి తప్పించుకున్నట్లుగా గుర్తించారు. ఈ ఉగ్రవాద మాడ్యూల్ ఫరీదాబాద్, ఢిల్లీఎన్‌సీఆర్ ప్రాంతాల్లో పేలుళ్లకు కుట్ర పన్నింది. ముజ్జమిల్ ఆయుధాలు, పేలుడు పదార్థాలు, అదీల్, ఒమర్‌లు లాజిస్టిక్స్, రిక్రూట్‌మెంట్‌లో పాలుపంచుకున్నారు. షహీనా మెడికల్ ప్రొఫెషన్‌లో ఉండటంతో, ఆమె ద్వారా ఎన్‌జీఓలు, వెల్ఫేర్ గ్రూపులు సృష్టించి, డబ్బు బదిలీ చేశారు. కాశ్మీర్ ప్రయాణాలు ఈ గ్రూప్‌కు ఆయుధాలు, శిక్షణ కోసం జరిగాయని దర్యాప్తు అధికారులు గుర్తించారు. రూ. 3540 లక్షలు సమీకరణలో షహీనా పెద్ద మొత్తం ఇచ్చినట్లు బ్యాంక్ ట్రాన్సాక్షన్లు, ఎన్‌క్రిప్టెడ్ మెసేజ్‌లు తేల్చాయి. ఈ దర్యాప్తు ఉగ్రవాద నెట్‌వర్క్‌లలో మెడికల్ ప్రొఫెషనల్స్ పాత్ర కీలకంగా మారడం సంచలనం సృష్టిస్తోంది.

సనాతన ధర్మ పరిరక్షణ బోర్డును ఏర్పాటు చేయాలి

- ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ డిమాండ్

✍ జయభేరి, అమరావతి నవంబర్ 11:

సనాతన ధర్మ పరిరక్షణ బోర్డును ఏర్పాటు చేయాలని ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ డిమాండ్ చేశారు. సెక్యులరిజం రెండు మార్గాల్లో ఉంటుందని, మత విశ్వాసాల రక్షణ, గౌరవం అంశంలో రాజీ ఉండదని ఆయన అన్నారు. మన సనాతన ధర్మం అత్యంత ప్రాచీనమైందని, నాగరికతతో ఆ ధర్మం వర్ధిల్లుతున్నదని, ఇలాంటి సమయాల్లో సనాతన ధర్మ పరిరక్షణ బోర్డును ఏర్పాటు చేయాలని ఆయన అభిప్రాయపడ్డారు. తన ఎక్స్ అకౌంట్‌లో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఇవాళ ఓ పోస్టు చేశారు. ఆ పోస్టులో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.ప్రపంచ వ్యాప్తంగా ఉన్న హిందూ సమాజం కోసం ఆ బోర్డు ఉండాలన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం కేవలం యాత్రా స్థలం మాత్రమే కాదు అని, అది పవిత్ర ఆధ్యాత్మిక యాత్రకు కేంద్రమని, తిరుపతి లడ్డూ కేవలం స్వీటు మాత్రమే కాదు అని, అదొక భావోద్వేగం అన్నారు. మన స్నేహితులు, కుటుంబీకులు, దగ్గరవారికి ఆ లడ్డూను ఎంతో ప్రేమతో పంచిపెడుతామని పవన్ కళ్యాణ్ అన్నారు. ఇది మనలో ఉన్న సామూహిక నమ్మకానికి, విశ్వాసాన్ని చాటుతుందన్నారు. ప్రతి ఏడాది సగటున 2. 5 కోట్ల మంది భక్తుల తిరుమలను దర్శించుకుంటారని, సనాతన విధానాలు అవలంబిస్తున్న వారి మనోభావాలను దెబ్బతీయాలని చూసినా, లేక హేళన చేసినా, అది కేవలం బాధను మాత్రమే కలిగించదు అని, లక్షలాది మంది భక్తుల నమ్మకాన్ని దెబ్బతీసినట్లు అవుతుందని పవన్ కళ్యాణ్ అన్నారు.డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తన ఎక్స్‌లో తిరుపతి లడ్డూపై ఓ పత్రిక రాసిన కథనాన్ని రీపోస్టు చేశారు. టీటీడీ లడ్డూ తయారీ కోసం ఉత్తరాఖండ్‌కు చెందిన డెయిరీ సంస్థ నెయ్యి సరఫరాలో అక్రమాలకు పాల్పడినట్లు ఆ కథనం పేర్కొన్నది. ఒక్క పాలచుక్కను కూడా సేకరించని ఆ సంస్థ ఎలా 68 లక్షల కేజీ నెయ్యిని సరఫరా చేసిందని కథనంలో ప్రశ్నించారు. 2019 నుంచి 2024 వరకు ఆ డెయిరీ సంస్థ సుమారు 250 కోట్ల ఖరీదైన నెయ్యిని టీటీడీకి సరఫరా చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి.

బాంబు పేలుడు నేపథ్యంలో మూడు రోజుల పాటు ఎర్రకోట బంద్

✍ జయభేరి, న్యూఢిల్లీ, నవంబర్ 11:

దేశ రాజధాని ఢిల్లీలో ఉన్న ఎర్రకోట సమీపంలో సోమవారం రాత్రి ఏడు గంటలకు కారు పేలుడు ఘటన జరిగిన విషయం తెలిసిందే. ఆ పేలుడు ధాటికి 13 మంది మృతిచెందగా, 20 మంది వరకు గాయపడ్డారు. అయితే ఈ నేపథ్యంలో ఎర్రకోటను బంద్ చేశారు. రాబోయే మూడు రోజుల పాటు విజిటర్స్‌కు ఎర్రకోట బంద్ ఉంటుందని అధికారులు చెప్పారు. ఆర్కియాలజీ సర్వే ఆఫ్ ఇండియా దీనిపై ప్రకటన చేసింది. కారు బాంబు పేలుడు జరిగిన ప్రదేశంలో ప్రస్తుతం ఫోరెన్సిక్ ఇన్వెస్టిగేషన్ జరుగుతున్నది. అయితే ప్రజలు భారీ స్థాయిలో గుమ్మికూడే అవకాశం ఉన్న నేపథ్యంలో ఎర్రకోటను బంద్ చేస్తున్నట్లు ఏఎస్ఐ ప్రకటించింది.కారు పేలుడుకు, ఫరీదాబాద్ టెర్రర్ మాడ్యూల్‌కు లింకు ఉన్నట్లు ప్రాథమిక విచారణ ద్వారా వెల్లడవుతున్నది. పేలుడు కోసం డిటోనేటర్లు వాడినట్లు అనుమానిస్తున్నారు. అమోనియం నైట్రేట్ రసాయనం వాడి ఉంటారని భావిస్తున్నారు. సూసైడ్ బాంబర్ డాక్టర్ ఉమర్ మహమ్మద్ పేలుడుకు ముందు తన కారును ఎర్రకోట పార్కింగ్ ఏరియాలో సుమారు మూడు గంటల పాటు పార్కింగ్ చేశాడు. పేలుడు విచారణ చేపడుతున్న పోలీసులు.. పుల్వామాలో ఉన్న డాక్టర్ ఉమర్ ఫ్యామిలీని అదుపులోకి తీసుకున్నారు.

దాడుల వెనుక డాక్టర్లు

- ఆయుధాలు, రసాయనాలు, నగదును సమీకరించిన లేడీ డాక్టర్
- తెర పైకి వైట్ క్రైమ్

✍ జయభేరి, న్యూఢిల్లీ, నవంబర్ 11:

నాలుగు ఘటనలు...నాలుగు వేర్వేరు ప్రాంతాలు.. జరిగనవన్నీ వేరేనే. కానీ కామన్ పాయింట్ ఒకటి ఉంది. అదే డాక్టర్స్. దేశంలో అలజడులు సృష్టించటానికి ప్రయత్నిస్తున్న ఉగ్రముఠాలు ఆపరేషన్ సిందూర్ తర్వాత వైట్ కోట్ క్రైమ్ కి దిగుతున్నాయా... అన్న అనుమానాలు వస్తున్నాయి. రెండు మూడు రోజుల్లో దేశవ్యాప్తంగా జరిగిన ఘటనలు డాట్స్‌ను కలిపితే క్లియర్ పిక్చర్ అర్థమవుతోంది. సమాజంలో గౌరవ వృత్తిలో ఉన్న వైద్యులను ఓ గ్రూప్‌గా ఏర్పరిచి పెద్ద ఎత్తున అలజడికి ప్రయత్నించినట్లు అర్థమవుతోంది. ఢిల్లీ పేలుళ్లకు మందు మూడు ప్రాంతాల్లో నలుగురు డాక్టర్లు టెర్రరిస్టు కార్యకలాపాలకు పాల్పడుతూ దొరికిపోవడం..

ఢిల్లీ పేలుడుకు కారణమైన వెహికిల్ ఓ డాక్టర్‌ది కావడం.. అందులో ఆయన కూడా ఉండటంతో మిగిలిన టెర్రరిస్టులకు ఇతనికి సంబంధాలున్నాయా అనుకున్నారు. ఇప్పుడు ఆ డాక్టర్‌ది కూడా మిగిలిన వారు ఉండే ప్రాంతమే కావడంతో అనుమానాలు బలపడుతున్నాయి. అసలేంటీ ఆ నాలుగు ఘటనలు...వైద్య వృత్తిని అడ్డం పెట్టుకుని ప్లాన్ చేస్తున్న నరమేధానికి ఇవన్నీ సంకేతాలా అన్నది ఈ కథనంలో చూద్దాం..

సీన్ 1 ఫరీదాబాద్, నవంబర్ 10

ఫరీదాబాద్ లోని దాహూజ్ అండ్ ఫతేపూర్ టాగా ప్రాంతాలను పోలీసులు చుట్టుముట్టారు. దేశంలో అతిపెద్ద కౌంటర్ టెర్రర్ ఆపరేషన్స్ లో ఒకటిగా భావిస్తున్న ఓ ఆపరేషన్ ను పోలీసులు సమర్థంగా నిర్వహించారు. జమ్ము కశ్మీర్ పోలీసులతో కలిసి ఫరీబాదాబ్ పోలీసులు చేపట్టిన ఈ ఆపరేషన్ లో ఇద్దరు డాక్టర్లు డా. ముజామిల్ షకీల్, డా. ఆదిల్ అహ్మద్ లను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ ఇద్దరు డాక్టర్లది జమ్ముకశ్మీర్ లోని అనంత్ నాగ్ ప్రాంతం. వారి నుంచి 360 కిలోల అమ్మోనియం నైట్రేట్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వాటితో పాటు ఏకే 47 తరహా రైఫిల్స్, పిస్టర్స్, బాంబ్ టైమర్స్ ఇతర పేలుడు పదార్థాలను మారణాయుధాలను స్వాధీనపరుచుకున్నారు. ఉత్తరప్రదేశ్ లోని సహరన్ పూర్ లో ఆదిల్ అహ్మద్ ను అరెస్ట్ చేయటంతో ఈ ఇద్దరు డాక్టర్ల ఉగ్రకుట్ర బయటపడింది. ఫలితంగా ఫరీదాబాద్ లీడ్ తెలిసింది. భారీ మొత్తంలో పేలుడు పదార్థం స్వాధీనమైంది.

సీన్ 2 లక్నో, నవంబర్ 10

సీన్ జరిగింది లక్నోలో. డా. షహీన్ షాహిద్ పేరున్న ఓ లేడీ డాక్టర్ ను పోలీసులు లక్నోలో అరెస్ట్ చేశారు. ఆమెనుంచి ఏకే 47 రైఫిల్ ను స్వాధీనం చేసుకున్నారు. అంతే కాదు కారులో చాలా క్యాట్రిడ్జ్ లు కూడా దొరికాయి. జమ్ముకశ్మీర్ నుంచి వచ్చి ఫరీదాబాద్ లో పేలుడు పదార్థాలతో దొరికిపోయిన ఇద్దరు డాక్టర్లకు ఈమెకు ఏదో లింక్ ఉంది అని పోలీసులు అనుమానిస్తున్నారు జమ్ము కశ్మీర్ డాక్టర్లను ఆపరేట్ చేస్తున్న సేమ్ నెట్ వర్కే ఈమెను కూడా ఆపరేట్ చేస్తోందని. కౌంటర్ టెర్రర్ ఆమెను అదుపులోకి తీసుకుని విచారిస్తోంది.

సీన్ 3 గుజరాత్, హైదరాబాద్, నవంబర్ 8

గుజరాత్ కు చెందిన ATS అధికారులకు ఉగ్ర కదలికలకు సంబంధించిన ఓ లీడ్ దొరికింది. గుజరాత్ లోని అహ్మదాబాద్ ఇంకా మెహసానా ప్రాంతాలతో హైదరాబాద్ లో ఏకకాలంలో మెరుపు దాడులు చేశారు. హైదరాబాద్ కు చెందిన డా. అహ్మద్ మొహియుద్దీన్ సయ్యద్ అనే డాక్టర్ పెద్ద మొత్తంలో ఆముదం గింజలతో రైసిన్ అనే ప్రమాదకరమైన రసాయనాన్ని తయారు చేస్తున్నట్లు గుర్తించారు. ఈ డాక్టర్ చైనాలో ఎంబీబీఎస్ పూర్తి చేసుకుని హైదరాబాద్ బేస్డ్ గా తన కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు. ఏటీసీ సోదాల్లో విదేశీ తుపాకులు, రైసిన్ తయారీ కోసం పెద్ద మొత్తంలో సేకరించిన ఆముదాన్ని గుర్తించారు. ఈ రైసిన్ ప్రపంచంలోనే అత్యంత విషపూరిత పదార్థాల్లో ఒకటి. క్షణాల్లో ప్రాణాలు తీయగలిగే శక్తి దీనికి ఉంది. తన హ్యాండ్లర్స్ నుంచి ఆయుధాలు సమకూర్చుకునేందుకు గుజరాత్ వచ్చిన సయ్యద్‌ను ATS అరెస్ట్ చేసింది.

సీన్ 4, ఎర్రకోట, న్యూఢిల్లీ

ఢిల్లీ ఎర్రకోట సమీపంలో కారు బ్లాస్ట్ అయ్యింది. చూస్తుండగానే 9 మంది ప్రాణాలు గాల్లో కలిసిపోయాయి. మెట్రో స్టేషన్ కు అతి సమీపంలో ట్రాఫిక్ సిగ్నల్ లో జరిగిన ఈ పేలుడులో సంచలన విషయాలు వెలుగు చూస్తున్నాయి. ఎర్రకోట సమీపంలోని ఓ మసీదు ప్రాంగణంలో పేలుడుకు గురైన కారు 3 గంటలు పాటు పార్క్ చేసి ఉంచినట్లు అధికారులు గుర్తించారు.

మధ్యాహ్నం 3.30 గంటల ప్రాంతం నుంచి సాయంత్రం 6.20 వరకూ కారును పార్కింగ్ లోనే ఉంచి ఆ తర్వాత బయటకు తీసుకు వస్తున్న వ్యక్తి విజువల్స్ ను సీసీటీవీ ఫుటేజెస్ లో పోలీసులు గుర్తించారు. కారు నడపుతున్న వ్యక్తిని డా.మహ్మద్ ఉమర్ గా అని తేల్చారు. పేలుడు జరిగిన ప్రాంతంలో అమ్మోనియం నైట్రేట్ ట్రేసెస్ ఉన్నట్లు ప్రాథమికంగా పోలీసులు నిర్ధారించారు. డిటోనేటర్లు కూడా గుర్తించినట్లు తెలుస్తోంది. అంటే ఇది ఆత్మాహుతి దాడిలా జరిగిందా... అనే కోణంలో పరిశోధన చేస్తున్నారు. చనిపోయిన ఉమర్ కూడా అనంతనాగ్‌కు చెందిన వాడు.. డాక్టర్‌గా ఫరీదాబాద్‌లో పనిచేశాడు. అక్కడ అరెస్టు అయిన ఇద్దరు డాక్టర్లు కూడా అనంతనాగ్‌కు చెందిన వారు. దీంతో అనుమానాలు మరింత బలపడుతున్నాయి. ఫరీదాబాద్ లో పట్టుబడిన డాక్టర్ల గురించి వార్తలు బయటకు వచ్చిన తర్వాత ఎర్రకోట్ల దగ్గర బ్లాస్ట్ కు ప్లాన్ చేశారా...ఏదైనా ఉగ్ర సంస్థ మొత్తం డాక్టర్లతో ఈ ఆపరేటింగ్ నెట్ వర్క్ ను మెయింటైన్ చేస్తోందా..నిజమైతే వాళ్ల ప్లాన్ ఏంటీ.. ఢిల్లీ బ్లాస్ట్ కోసమే ఇదంతా చేశారా లేదా మరేదైనా పెద్దప్లాన్ లో ఉన్నారా..? దీనంతటి కోసం పవిత్రమైన వైద్యవృత్తిని ఎంచుకుని...ప్రాణాలు పోసే వైద్యులతోనే ప్రాణాలు తీయించే ప్లాన్ చేస్తున్నారా...సంచలన విషయాలు మరికొద్ది రోజుల్లోనే నిగ్గు తేలనున్నాయి.

ఓటర్లను కాంగ్రెస్ పార్టీ బెదిరించారు

✍ జయభేరి, హైదరాబాద్ నవంబర్ 11:

జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉపఎన్నికలోల కాంగ్రెస్ నేతలు ఓటర్లను బెదిరించి, ఎన్నికల ప్రక్రియను దెబ్బతీస్తున్నారని బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత ఆరోపించారు. ఓ వైపు పోలింగ్ జరుగుతున్న సమయంలో తన నివాసంలో నిర్వహించిన ప్రెస్ మీట్‌లో మాగంటి సునీత మాట్లాడారు. రాష్ట్రంలోని అందరూ రౌడీలు, గుండాలు జూబ్లీహిల్స్‌లోనే తిరుగుతున్నారని, వారు ఓటర్లను భయపెడుతూ బీఆర్ఎస్‌కు వ్యతిరేకంగా పనిచేస్తున్నారని ఆరోపించారు. స్టేట్ లో ఉన్న ఆకు రౌడీలంతా జూబ్లీహిల్స్‌లోనే తిరుగుతున్నారు. కాంగ్రెస్ నేతల ఆదేశాల మేరకు వీరు ఓటర్లను బెదిరిస్తూ, మా పార్టీకి వ్యతిరేకంగా గుండాగిరీ స్తున్నారన్నారు. పోలింగ్ జరుగుతున్న సమయంలో ఈ రకమైన అనైతిక చర్యలు జరుగుతున్నాయని, ఇది ప్రజాస్వామ్యానికి, ఓటర్ల హక్కులకు దెబ్బతీస్తుందని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. పోలీసులు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని కాంగ్రెస్ నేతల దుర్మార్గాలపై సునీత తీవ్ర అసంతృప్తి చెప్పారు. మా పార్టీ కార్యకర్తలపై దాడులు, ఓటర్లను భయపెట్టడం జరుగుతున్నా, పోలీసులు ఎట్టి చర్యలు తీసుకోవడం లేదన్నారు. వైపు మాగంటి సునీతపై ఎలక్షన్ కమిషన్ కు కాంగ్రెస్ ఫిర్యాదు చేసింది. ఎన్నికలు జరుగుతుండగా ప్రెస్ మీట్ నిర్వహించడం ఈసీ నిబంధనలకు విరుద్ధమని..ఎన్నికల ప్రవర్తనా నియమావళిని సునీత ఉల్లంఘించారని ఫిర్యాదు చేశారు. బీఆర్ఎస్ పార్టీ నేతలు కూడా ఈసీకి ఫిర్యాదు చేశారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో నిబంధనలకు విరుద్ధంగా నాన్ లోకల్ కాంగ్రెస్ నేతలు తిష్ట వేసి ఓటర్లను ప్రభావితం చేశారని బీఆర్ఎస్ నేతల బృందం రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారికి ఫిర్యాదు చేసింది. ప్రభుత్వ విప్ లు బీర్ల అయిలయ్య, రాంచంద్ర నాయక్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్ లు పోలింగ్ కేంద్రాల దగ్గర ఓటర్లను ప్రలోభ పెట్టిన సాక్ష్యాలను సీ ఈ ఓ కు అందజేసి చర్యలు తీసుకోవాలని కోరింది. రెండు పార్టీల ఆరోపణలు, ప్రత్యారోపణలతో పోలింగ్.. ఉదయం నుంచి టెన్షన్ టెన్షన్ గా నడుస్తోంది. పలు చోట్ల తమను అడ్డుకున్నారని బీఆర్ఎస్ అభ్యర్థి సునీత ఆరోపణలు చేశారు.

జూబ్లీహిల్స్ ఉపఎన్నికల కోసం ఆటో డ్రైవర్లు ఉచిత సర్వీస్

జూబ్లీహిల్స్ ఉపఎన్నికల సందర్భంగా ఆటో యూనియన్ వినూత్నమైన సేవా కార్యక్రమాన్ని చేపట్టింది. ఓటు హక్కును వినియోగించుకోవడానికి పోలింగ్ కేంద్రాలకు వచ్చే ఓటర్ల కోసం వారు సుమారు 200 ఆటోల్లో ఉచిత సర్వీస్‌లను అందిస్తున్నారు. ఇందులో భాగంగా ముఖ్యంగా వృద్ధులు, దివ్యాంగులు ఎటువంటి ఇబ్బంది లేకుండా పోలింగ్ కేంద్రాల వద్దకు చేరుకునేలా వారికి ఛార్జీలు లేకుండా సేవలు అందించి ఓటు హక్కు వినియోగించేలా తమ వంతుగా ప్రోత్సహిస్తున్నారు.దీంతో పాటు, పాలిచ్చే తల్లులను, చిన్నపిల్లలతో పోలింగ్ కేంద్రాలకు వెళ్లే ఓటర్లకు కూడా ఆటో డ్రైవర్లు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారు. పోలింగ్ ప్రారంభమైన ఉదయం 7 గంటల సమయం నుండి సాయంత్రం పోలింగ్ ముగిసే వరకు ఈ ఉచిత ఆటో సేవలు అందుబాటులో ఉంటాయని ఆటో యూనియన్ డ్రైవర్లు తెలిపారు. ఎటువంటి ఇబ్బంది లేకుండా ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలన్న తమ లక్ష్యమని ఆటో డ్రైవర్ల యూనియన్ డ్రైవర్లు తెలిపింది.

ఓటు హక్కు వినియోగించుకుంటున్న అభ్యర్థులు, ప్రముఖులు

షేక్ పేట్ లోని ఇంటర్నేషనల్ స్కూల్ పోలింగ్ కేంద్రంలో సినీ దర్శకుడు రాజమౌళి ఓటు హక్కు వినియోగించుకున్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత తన కుమారుడు, కుమార్తెలతో కలిసి వచ్చి సోమాజిగూడ డివిజన్ లోని ఎల్లారెడ్డి గూడ నవోదయ కాలనీలో ఓటు హక్కు వినియోగించుకున్నారు. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ వెంకటగిరి పోలింగ్ బూత్ వద్ద ఓటు వేశారు. ప్రజలు బాధ్యతగా వచ్చి ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు. జూబ్లీహిల్స్‌లో ఉదయం 9.30 వరకు 10.2 శాతం పోలింగ్ నమోదైంది.

నాన్ లోకల్ నేతలు పోలింగ్ కేంద్రాల వద్ద హడావుడి

జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో నాన్ లోకల్ నేతలు హడావుడి చేస్తున్నారు. బీర్ల ఐలయ్య రహమత్ నగర్ పోలింగ్ కేంద్రం వద్ద కూర్చొని ఓటర్లతో మాట్లాడుతూ ప్రలోభాలకు గురి చేస్తున్నారని బీఆర్ఎస్ ఆరోపించింది. ఓటు లేని వ్యక్తులు పోలింగ్ కేంద్రాల వద్ద ఉండడమేంటని ఓటర్లు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. వెంగళరావునగర్ పోలింగ్ స్టేషన్ 79 దగ్గర సత్తుపల్లి ఎమ్మెల్యే భర్త దయానంద్ ఓటర్లను ప్రభావితం చేస్తున్నారని బిఆర్ఎస్ ఆరోపించింది. నాన్ లోకల్ వ్యక్తి ఇక్కడ ఎలా ఉంటారని RO కి ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని BRS నేతలు ఆరోపించారు.

నటుడు ధర్మేంద్ర మృతి వార్తలపై హేమా మాలిని తీవ్ర ఆగ్రహం!

✍ జయభేరి, న్యూ డిల్లీ, నవంబర్ 11:

;ప్రముఖ బాలీవుడ్ నటుడు ధర్మేంద్ర మృతి చెందారంటూ మంగళవారం ఉదయం మీడియాలో వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ వార్తలను ఖండించింది ధర్మేంద్ర భార్య నటి హేమ మాలిని. ధర్మేంద్ర చికిత్సకు స్పందిస్తూ కోలుకుంటున్న సమయంలో ఆయన మరణించారంటూ వచ్చిన పుకార్లపై ఆమె తన ఆవేదనను వ్యక్తం చేసింది.ధర్మేంద్ర మృతి చెందారంటూ వస్తున్న వార్తలపై హేమా మాలిని స్పందిస్తూ.. ప్రస్తుతం జరుగుతున్నది క్షమించరానిది! చికిత్సకు స్పందించి, కోలుకుంటున్న వ్యక్తి గురించి బాధ్యత కలిగిన ఛానెల్‌లు తప్పుడు వార్తలను ఎలా ప్రచారం చేయగలవు? ఇది అత్యంత అగౌరవంగా, బాధ్యతారాహిత్యంగా ఉంది. దయచేసి మా కుటుంబానికి ప్రైవసీతో పాటు అవసరానికి తగిన గౌరవం ఇవ్వండి అని హేమమాలిని రాసుకోచ్చింది. ప్రస్తుతం ధర్మేంద్ర ముంబైలోని బ్రీచ్ క్యాండీ హాస్పిటల్‌లో చికిత్స పొందుతుండగా.. ధర్మేంద్ర ఆరోగ్యంపై ఇప్పటికే అతడి కూతురు నటి ఈషా డియోల్ సోషల్ మీడియా వేదికగా క్లారిటీనిచ్చింది.

డాన్ బాస్కో స్కూల్ దగ్గర ఉద్రిక్తత

✍ జయభేరి, హైదరాబాద్:

జూబ్లీహిల్స్ పోలింగ్ నేపథ్యంలో డాన్ బాస్కో స్కూల్ వద్ద ఉద్రిక్తత నెలకొంది. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ తో పాటు పోలింగ్ కేంద్రంలోకి ఏజెంట్లు వెళ్లారంటూ బీఆర్ఎస్ నేతలు ఆందోళనకు దిగారు. నవీన్ యాదవ్ పోలింగ్ కేంద్రంలోకి వెళ్లినప్పుడు తమ ఏజెంట్లను ఎలా బయటికి పంపిస్తారు అంటూ పోలింగ్ కేంద్రంలో రాగిడి లక్ష్మారెడ్డి, టిఆర్ఎస్ శ్రేణులు ధర్నాకు దిగారు. ఈ నేపథ్యంలో న్ బాస్కో స్కూల్ వద్దకు భారీగా పోలీసులను తరలించారు. బీఆర్ఎస్ శ్రేణులు కుడా భారీగా అక్కడికి చేరుకున్నారు.

మళ్లీ బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేయను..

సీఐడీ ఎదుట నటుడు విజయ్ దేవరకొండ

మరొకసారి బెట్టింగ్ యాప్‌స్‌కు ప్రత్యక్షంగా కానీ, పరోక్షంగా కానీ ఎలాంటి ప్రమోషన్లు చేయబోనని సీఐడీ అధికారుల ఎదుట నటుడు విజయ్ దేవరకొండ చెప్పినట్లు విశ్వసనీయంగా తెలిసింది. ప్రమోషన్ విషయంలో తన టీం సరిగ్గా అప్రమత్తంగా లేకపోవడంతో ఈ పరిస్థితి తెలెత్తిందని సీఐడీకి వివరణ ఇచ్చినట్లు తెలిసింది. నిషేధిత బెట్టింగ్‌యాప్‌స్‌కు ప్రచారం కల్పించారనే కేసులో ప్రముఖ నటుడు విజయ్ దేవరకొండతోపాటు టీవీ ఆర్టిస్టు సిరిహనుమంతును లక్డికపూల్‌లోని సీఐడీ కార్యాలయంలో అధికారులు మంగళవారం ప్రశ్నించారు. మధ్యాహ్నం సీఐడీ ఆఫీసుకు వెళ్లిన ఆయన్ను.. దర్యాప్తు బృందం గంటకు పైగా విచారించింది. విచారణ ముగిశాక కార్యాలయం వెనుక గేట్ నుంచి విజయ్ దేవరకొండ వెళ్లిపోయారు. బెట్టింగ్ యాప్‌ల ప్రమోషన్‌లకు సంబంధించి పలువురు నటీనటులు, సెలబ్రెటీలపై వివిధ పోలీస్ స్టేషన్లలో గతంలో కేసులు నమోదయ్యాయి. వాటి ఆధారంగా ఈడీ కూడా కేసు నమోదు చేసి విచారించింది. అనంతరం ప్రభుత్వం ఈ కేసు విచారణను సీఐడీకి అప్పగించింది. దీంతో ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ను ఏర్పాటు చేశారు. విజయ్ దేవరకొండతో పాటు నటుడు ప్రకాశ్ రాజ్ కు కూడా ఇటీవల సిట్ అధికారులు నోటీసులు జారీ చేశారు. ఈ నేపథ్యంలో మంగళవారం మధ్యాహ్నం విజయ్ దేవరకొండ విచారణకు హాజరయ్యారు. బెట్టింగ్ యాప్ ప్రమోషన్‌కు తీసుకున్న పారితోషకం, కమీషన్లు, ఒప్పంద పత్రాలు, బెట్టింగ్ యాప్‌ల ప్రమోషన్ల వల్ల జరిగే పరిణామాలు తదితరాల గురించి విజయ్‌ను అధికారులు ప్రశ్నించినట్లు తెలిసింది. ఇకపై బెట్టింగ్, గేమింగ్ యాప్‌లకు ప్రమోషన్లు చేయబోనని సిట్ ముందు విజయ్ దేవరకొండ చెప్పినట్లు సమాచారం. ఇదే కేసులో బిగ్‌బాస్ ఫేమ్ సిరి హనుమంతు సైతం సిట్ ఎదుట విచారణకు హాజరయ్యారు. అధికారులు ఆమె నుంచి కూడా బెట్టింగ్ యాప్‌లకు చేసిన ప్రమోషన్ల గురించి వివరాలు రాబట్టారు. అలాగే నటుడు ప్రకాశ్ రాజ్ కూడా సీఐడీ కార్యాలయంలో సిట్ విచారణకు నేడు లేదా రేపు హాజరయ్యే అవకాశం ఉంది.

బాలీవుడ్ నటుడు గోవిందాకు అస్వస్థత..



బాలీవుడ్ సీనియర్ నటుడు గోవిందా (61) అస్వస్థతకు గురయ్యారు. ముంబై జుహులోని తన నివాసంలో మంగళవారం రాత్రి సమయంలో అకస్మాత్తుగా స్పృహ కోల్పోయారు. ఈ విషయాన్ని గోవిందా స్నేహితుడు, లీగల్ అడ్వైజర్ లలిత్ బిందాల్ వెల్లడించారు. గోవిందాను ఆయన నివాసానికి సమీపంలోనే ఉన్న క్రిటికేర్ ఆస్పత్రిలో చేర్పించామని లలత్ బిందాల్ తెలిపారు. అక్కడే ఆయన చికిత్స పొందుతున్నారని పేర్కొన్నారు. చాలావరకు రక్త పరీక్షలు చేయించామని.. వాటి రిపోర్టుల కోసం ఎదురుచూస్తున్నామని చెప్పారు. ప్రస్తుతం ఆయన పరిస్థితి నిలకడగానే ఉందని స్పష్టం చేశారు. అభిమానులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని సూచించారు.

ఇకపై అలాంటి సినిమాలు చేయను!

'ది గర్ల్‌ఫ్రెండ్' చిత్రంలో తాను పోషించిన దుర్గ పాత్ర వ్యక్తిగతంగా ఎంతో సంతృప్తినిచ్చిందని చెప్పింది అనూ ఇమ్మాన్యుయేల్. రష్మిక మందన్న, దీక్షిత్‌శెట్టి జంటగా రాహుల్ రవీంద్రన్ దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమా ఇటీవలే ప్రేక్షకుల ముందుకొచ్చింది. ఈ సందర్భంగా మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె సినిమా సంగతులను పంచుకుంది. అమ్మాయిల కోణంలో ఓ మంచి విషయాన్ని చెప్పే సినిమాలో భాగమైనందుకు గర్వంగా ఉందని పేర్కొంది. తమిళ, తెలుగు భాషల్లో చాలా మంది అగ్ర హీరోలతో కలిసి నటించానని, అయితే కెరీర్‌లో కొన్ని సినిమాలు చేసి ఉండాల్సింది కాదని రిగ్రేట్‌గా ఫీలవుతున్నానని అనూ ఇమ్మాన్యుయెల్ తెలిపింది. 'అలాంటి సినిమాల్లో నాలుగు పాటలు, డ్యాన్స్‌లతో పాటు ఏవో డైలాగ్‌లు చెప్పిస్తారు. అవన్నీ రొటీన్‌గా అనిపిస్తాయి. ఇకపై అలాంటి సినిమాలు చేయొద్దని నిర్ణయించుకున్నా. 'ది గర్ల్‌ఫ్రెండ్' లాంటి సినిమాల వల్ల కొత్తగా ఏమైనా నేర్చుకునేందుకు అవకాశం ఉంటుంది. దుర్గ పాత్రకు నేనే సొంతంగా డబ్బింగ్ చెప్పాను. దాంతో ఆ క్యారెక్టర్ మరింత నేచురల్‌గా స్క్రీన్‌పై కనిపించింది. సినిమాలోని కొన్ని సీన్స్‌కు అబ్బాయిలు క్లాప్స్ కొడుతున్నారు' అని అనూ ఇమ్మాన్యుయేల్ చెప్పింది. కెరీర్ విషయంలో చాలా సంతృప్తిగా ఉన్నానని, అవకాశాల కోసం ఆరాటపడే తత్వం తనది కాదని, కెరీర్‌లో అడుగు పెట్టిన దగ్గరి నుంచి హైదరాబాద్‌లోనే ఉంటున్నానని ఆమె పేర్కొంది. ప్రస్తుతం కొన్ని చిత్రాలు చర్చల దశలో ఉన్నాయని, ఆ వివరాలను త్వరలో తెలియజేస్తానని అనూ ఇమ్మాన్యుయేల్ చెప్పింది.

మంచి ఛాన్స్ మిస్ చేసుకుంది

పవర్ స్టార్ పవన్ కల్యాణ్ కొన్ని రోజుల క్రితం ఓజీ సినిమాతో అభిమానుల ముందుకు వచ్చాడు. సుజిత్ తెరకెక్కించిన ఈ హై ఓల్టేజ్ యాక్షన్ ఎంటర్ టైనర్ దసరా కానుకగా సెప్టెంబర్ 25న ప్రపంచ వ్యాప్తంగా విడుదలైంది. మొదటి షో నుంచే బ్లాక్ బస్టర్ టాక్ సొంతం చేసుకుంది. పవన్ అభిమానులకు ఫుల్ కిక్ ఇవ్వడమే కాకుండా బాక్సాఫీస్ రికార్డులను కూడా బద్దలు కొట్టేసింది. పవన్ కల్యాణ్ కెరీర్ లోనే అత్యధిక కలెక్షన్లు సాధించిన సినిమాగా రికార్డుల కెక్కింది. థియేటర్లలో రూ. 350 కోట్లకు పైగా కలెక్షన్లు సాధించిన ఓజీ సినిమా ఆపై ఓటీటీలోనూ రికార్డులు బద్దలు కొట్టింది. నెట్ ఫ్లిక్స్ లో చాలా రోజుల పాటు టాప్ ట్రెండింగ్ లో నిలిచింది. డీవీవీ ఎంటర్ టైన్మెంట్స్ బ్యానర్ పై డీవీవీ దానయ్య నిర్మించిన ఓజీ మూవీలో ప్రియాంక మోహన్ హీరోయిన్‌గా నటించింది. బాలీవుడ్ హీరో ఇమ్రాన హష్మీ స్టైలిష్ విలన్ ఓమీగా అదరగొట్టాడు. అలాగే శ్రియా రెడ్డి, అర్జున్ దాస్, సుహాస్, ప్రకాశ్ రాజ్, శుభలేఖ సుధాకర్, రావు రమేష్, హరీశ్ ఉత్తమన్, అభిమన్యు సింగ్, వెన్నెల కిశోర్, వెంకట్, బిగ్ బాస్ శుభశ్రీ రాయగురు ఇలా ఎందరో స్టార్స్ ఓజీలో మెరిశారు. ఓజీ సినిమాలో పవన్ రోల్ తో పాటు అభిమానులకు బాగా నచ్చిన మరో రోల్ శ్రియా రెడ్డిది. ప్రకాశ్ రాజ్ కూతురు గీత పాత్రలో అదరగొట్టిందీ సీనియర్ నటి. ఓజీ సినిమాలో శ్రియా రెడ్డి సీన్లు చాలానే ఉన్నాయి. అయితే విలన్ ఇమ్రాన్ హష్మీకి వార్నింగ్ ఇచ్చే సీన్స్ లో శ్రియ నటన హైలెట్ అని చెప్పుకోవచ్చు. ఓజీ సినిమాతో చాలా రోజుల తర్వాత ఆమెకు మంచి రోల్ దొరికిందని చెప్పవచ్చు. అయితే ఓజీ సినిమాలో గీత పాత్రకు శ్రియా రెడ్డి ఫస్ట్ ఛాయిస్ కాదట. మొదట ఆ పాత్ర కోసం సీనియర్ హీరోయిన్ టబును సంప్రదించారట మేకర్స్. అయితే అప్పటికే ఆమె చేతిలో చాలా సినిమాలు ఉండడంతో ఓజీ సినిమాకు నో చెప్పిందట. దీంతో ఆమె స్థానంలో శ్రియా రెడ్డిని తీసుకున్నారట మేకర్స్. ఇందులో నిజమెంతుందో తెలియదు కానీ శ్రియా రెడ్డి రోల్ ను టబు చేసి ఉంటే ఇంకా మంచి రెస్పాన్స్ వచ్చి ఉండేదని మెజారిటీ ఆడియెన్స్ అభిప్రాయపడుతున్నారు.

నాలుగు తరాల పునర్జన్మల కథ

'నాకు గత జన్మల సినిమాలంటే చాలా ఇష్టం. నాన్నగారి సినిమా 'మూగమనసులు'తో నాకు బాగా పరిచయం. అదే ఇష్టంతో నేను 'జానకి రాముడు' చేశాను. రెండు సినిమాలు హిట్ అయ్యాయి. గత జన్మలు అనేది మన సంస్కృతిలో ఉండిపోయిన కథ' అన్నారు అగ్ర నటుడు అక్కినేని నాగార్జున. మంగళవారం జరిగిన 'గత వైభవం' చిత్ర ప్రీరిలీజ్ వేడుకకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎస్.ఎస్.దుష్యంత్, అషికా రంగనాథ్ జంటగా నటించిన ఈ చిత్రానికి సింపుల్ సుని దర్శకుడు. ఈ చిత్రాన్ని ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై కె.నిరంజన్ రెడ్డి, చైతన్య రెడ్డి తెలుగు రాష్ట్రాలతో పాటు ఉత్తర అమెరికా, కెనడాలో విడుదల చేస్తున్నారు. ఈ నెల 14న రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ..నాలుగు జనరేషన్ల కథతో ఈ సినిమా తీశారని, ట్రైలర్ చాలా బాగుందని ప్రశంసించారు. నాలుగు జన్మలకు సంబంధించిన ఈ కథలో స్క్రీన్‌ప్లే చాలా కొత్తగా ఉంటుందని హీరో దుష్యంత్ తెలిపారు. అన్ని వాణిజ్య విలువలు కలబోసిన ప్రయోగాత్మక చిత్రమిదని దర్శకుడు పేర్కొన్నారు. ఈ మధ్యకాలంలో ఈ తరహా ఫాంటసీ సినిమా తెలుగులో రాలేదని నిర్మాత చైతన్య రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో చిత్ర యూనిట్ సభ్యులందరూ పాల్గొన్నారు.

Printed and Published, Editor & Owned by **MOTHE RAGHU THIRUPATHI REDDY**, Printed at Hamara Warangal Printers and Graphics, # 25-8-182, Babuji Nagar, Kazipet, Warangal, Telangana - 506003.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500 039. **Cell: 9391 544 889**. **PRGI No: TGTEL/25/A0314**. email: **jayabherinews@gmail.com, www.jayabheridaily.com**